RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 236 గురువారం, జనవరి 08 2026, పేజీలు - 8 వెల : 3/-







# నేతన్నలకు తెలంగాణ సర్కార్ సంక్రాంతి కానుక

## – రూ. 1లక్ష రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్!



**హైదరాబాద్ :**తెలంగాణలోని చేనేత కార్మికుల ఇళ్లలో ఈ ఏడాది సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్లయింది. అప్పుల బాధతో సతమతమ వుతున్న నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక అద్భుతమైన నిర్ణయం తీసుకుంది. చేనేత కార్మికులు తీసుకున్న రూ. లక్ష వరకు ఉన్న వ్యక్తిగత రుణాలను పూర్తిగా మాఫీ చేస్తున్న ట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారికంగా వివరాలను వెల్లడి ంచారు. అప్పుల ఊబిలో చిక్కుకున్న కార్మికులకు ఆర్థికంగా ఊపిరి పోయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ముందడుగు వేసిం ది.ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 6,784 మంది చేనేత కార్మికులకు నేరుగా మేలు చేకూరనుంది. 2017 సంవ త్సరం నుండి 2024 వరకు పెండింగ్‌లో ఉన్న రుణాల కోసం ప్రభుత్వం సుమారు రూ. 27.14 కోట్లను విడుదల చేసింది. చాలా కాలంగా తమ అప్పులు ఎప్పుడు తీరుతాయా అని ఎదు రుచూస్తున్న నేతన్నలకు ఇది నిజంగా పెద్ద ఊరటనిచ్చే విషయ మని చెప్పవచ్చు.కేవలం రుణమాఫీ చేయడమే కాకుండా, చేనేత రంగాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. ఇందుకోసం 'చేనేత భరోసా' మరియు పొదుపు పథకాలకు ప్రభుత్వం రూ. 303 కోట్లను కేటాయించింది. దీనివల్ల కార్మికులకు భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు కలగకు ండా రక్షణ లభిస్తుంది. అలాగే, వారు తీసుకున్న రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు 'పావలా వడ్డీ' పథకాన్ని కూడా ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తోంది. ఇందిరమ్మ చీరల తయారీ వంటి పనుల ద్వారా నేతన్నలకు ఏడాది పొడవునా ఉపాధి లభించేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. తయారు చేసిన వస్త్రాలను అమ్ముకోవడంలో నేతన్నలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రభుత్వం 'టెస్కో' ద్వారా నేరుగా కొనుగోళ్లు చేస్తోంది. ఇప్పటివ రకు దాదాపు రూ. 587 కోట్ల విలువైన వస్త్రాలను ప్రభుత్వం సేకరించింది. దీనివల్ల మధ్యవర్తుల బెడద లేకుండా, కష్టపడిన సొమ్ము నేరుగా కార్మికుల చేతికే అందుతోంది. ప్రభుత్వ నిర్ణయం తో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత కుటుంబాల్లో సంతోషం నెలకొం ది. నేతన్నల సంక్షేమమే మా ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేశారు.

# నాడు ఇందిరమ్మ ధైర్యం నేడు మోదీ భయం



**న్యూ ఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ తనను కలవడానికి "సార్, ప్లీజ్ నేను మిమ్మల్ని చూడొచ్చా" అని బతిమాలినట్లుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మా ట్లాడటంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "తేడా గమనించండి సార్ జీ!" అంటూ మోదీని ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధిం చారు. నాడు అమెరికా బెదిరింపులకు ఏమాత్రం భయపడని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎక్కడ నేడు అమెరికా అధ్యక్షుడి ముందు చేతులు కట్టుకు నిల్చున్న నరేంద్ర మోదీ ఎక్కడ అంటూ రాహుల్ ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఆయన ఒక పాత వీడియోను షేర్ చేసి కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ట్రంప్ ఏమన్నారంటే?అసలు ఈ వివాదానికి కారణం మంగళవారం ట్రంప్ చేసిన వ్యాఖ్యలే. హౌస్ జీఓపీ రిట్రీట్‌లో ట్రంప్ మాట్లాడుతూ, భారత్‌పై, మోదీపై సంచలన కామెంట్స్ చేశారు. "భారత్, రష్యా నుంచి ఆయిల్ కొంటోంది. అందుకే మేం వారిపై భారీగా పన్నులు వేశాం. ఆ పన్నుల వల్ల ప్రధాని మోదీ నాపై అంత సంతోషంగా లేరు" అని ట్రంప్ అన్నారు. అంతటితో ఆగకుండా, "మోదీ నన్ను చూడటానికి వచ్చారు. 'సార్, నేను మిమ్మల్ని కలవొచ్చా ప్లీజ్ణ అని అడిగారు. నేను సరే అన్నాను" అని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఒక దేశ ప్రధానిని ట్రంప్ ఇలా చులకన చేసి మాట్లాడటం ప్రతిపక్షలకు ఆగ్రహం తెప్పించింది.ఇందిరమ్మకు, మోదీకి తేడా ఇదే రాహుల్ గాంధీ 'ఎక్ణ వేదికగా స్పందిస్తూ 1971 నాటి పరిస్థితులను గుర్తుచేశారు. గతంలో తాను మాట్లాడిన ఒక వీడియో క్లిప్‌ను ఆయన పోస్ట్ చేశారు. "1971 యుద్ధ సమయంలో అమెరికా మనల్ని తీవ్రంగా బెదిరించింది. ఏకంగా తన 7వ నౌకాదళాన్ని భారత్‌పైకి పంపింది. అయినా అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ అమెరికా ఒత్తిడికి తలొగ్గలేదు. కొంచెం కూడా భయపడలేదు. కానీ ఇప్పుడు పరిస్థితి ఏంటి? ట్రంప్ ఒక్క మాట అనగానే మోదీ వణికిపోయారు. లొంగిపోయారు. ఇందిరమ్మ ధైర్యానికి, ఇప్పటి మోదీ భయానికి ఉన్న తేడా ఇదే" అని రాహుల్ ఆ వీడియోలో పేర్కొన్నారు.కౌగిలింతల వల్ల ఏం వచ్చింది కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా ప్రధానిపై సెటైర్లు వేశారు. "గతంలో 'నమస్తే ట్రంప్ణ అన్నారు. అమెరికా వెళ్లి 'హౌడీ మోదీ' అన్నారు. 'డొనాల్డ్ భాయ్ణ అంటూ బలవంతపు కౌగిలింతలు ఇచ్చారు. ఇన్ని చేసినా చివరకు మిగిలిందేంటి? ఇప్పుడు ట్రంప్ మన ప్రధానిని 'సార్, ప్లీజ్ణ అని అడిగించుకునే స్థాయికి దిగజార్చారు" అని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియాలో గొప్పలు చెప్పుకోవడం వల్ల దేశానికి ఒరిగిందేమీ లేదని విమర్శించారు.

# కాంగ్రెస్ పాలనలో కష్టాలే మిగిలాయి



**హైదరాబాద్ :**తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. మంగళవారం జనగామలో నిర్వహించిన సర్పంచులు, ఉపసర్పంచుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో లేని కరెంటు కోతలు, యూరియా కొరత ఇప్పుడు మళ్లీ మొదలయ్యాయని, రేవంత్ రెడ్డి పాలనలో రైతులు, సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ భౌగోళిక పరిస్థితిపై కనీస అవగాహన లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు ఎక్కడ ఉన్నాయి, నీటి మళ్లింపు ఎలా జరుగుతుందో తెలియని వ్యక్తి.. తెలంగాణను సాధించిన కేసీఆర్‌కు నీళ్ల గురించి పాఠాలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. కేసీఆర్‌ను ఉరితీయాలన్న సీఎం వ్యాఖ్యలపై స్పందిస్తూ.. తెలంగాణ ప్రజల దశాబ్దాల కలను నిజం చేసి, స్వరాష్ట్రాన్ని తెచ్చినందుకా ఆయనను ఉరితీసేది అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిని ప్రజలు ఎలాగైతే మర్చిపోయారో, రేవంత్ రెడ్డికి కూడా భవిష్యత్తులో అదే గతి పడుతుందని ఆయన హెచ్చరిం చారు.సర్పంచుల హక్కుల కోసం బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకుంటే, అవసరమైతే తాము సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడుతామని భరోసా ఇచ్చారు. వచ్చే మున్సిపల్, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలపై

## ఉన్నతాధికారులతో ఎస్ఈసీ



**హైదరాబాద్ :** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మున్సిపల్ ఎన్నికలపై బుధవారం సాయంత్రం ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లు, వివిధ మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల కమిషనర్‌లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహకాలపై సమావేశంలో చర్చించారు. ఈ నెల 13 నాటికి పోలింగ్‌స్టేషన్ల వివరాల ముసాయిదాను ప్రచురించాలని ఎస్ఈసీ సూచిం చారు. ఈ నెల 16 నాటికి ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఆదేశించారు. రేపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ఉంటుం దని చెప్పారు. పార్టీలతో సమావేశాలు ముగిశాయి.

# నెతన్యాహుకు ప్రధాని మోదీ ఫోన్

## –ఉగ్రవాదంపై పోరు, ప్రాంతీయ పరిస్థితులపై చర్చలు



**న్యూ ఢిల్లీ :**ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుతో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఈ క్రమంలో నెతన్యాహు, ఇజ్రాయెల్ దేశ ప్రజలకు ప్రధాని మోదీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి ఇద్దరు నాయకులు కూడా తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ ఎక్స్ వేది కగా పోస్టు చేశారు."నా స్నేహితుడు, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్?లో మాట్లాడాను. ఆయనకు, ఇజ్రాయెల్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేయడం సంతోషంగా ఉంది. రాబోయే కాలంలో భారత్–ఇజ్రాయెల్ వ్యూహాత్మక భాగస్వా మ్యాన్ని మరింత బలోపేతం చేయడం గురించి మేము చర్చించాం. ప్రాంతీయ పరిస్థితులపై పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నాం. ఉగ్రవాదాన్ని మరింత దృఢ సంకల్పంతో ఎదుర్కో వాలనే మా ఉమ్మడి సంకల్పాన్ని పునరుద్ఘాటించాం." అని మోదీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ కేసు



**మెదక్, జనవరి 07:** ఫోన్ ట్యాపింగ్ కేసుపై బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం.రఘు నందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం మెదక్‌లో రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు డైలీ సీరియల్‌లా సాగుతోందని వ్యంగ్యంగా అన్నారు. కొండను తవ్వి ఎలుకను ఈ సిట్(ప్రత్యేక దర్యాప్తు బృందం) పడుతుందో లేదో ? అంటూ సందేహం వ్యక్తం చేశారు. డేటాను సర్వీస్ ప్రొవైడర్ల వద్ద తీసుకోవచ్చు నని అభిప్రాయపడ్డారు. నేడు కొండల్ రెడ్డి, రేపు ఆయన డ్రైవర్ ఇలా ఎన్నాళ్లు అంటూ సిట్ వ్యవహారశైలిపై ఆయన కొంత అసహనం వ్యక్తం చేశారు. కర్త, కర్మ అన్ని ఒకరివైపే వేలు చూపిస్తున్నాయని.. కానీ ఆయనను పిలిచేందుకు భయపడుతున్నారంటూ రఘునందన్ పరోక్షంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ తతంగమంతా ఎన్నికల కోసం పిలుస్తున్నట్లుగా ఉందన్నారు.(కాంగ్రెస్ ఇన్వెస్టిగేషన్ టీమ్)లా మారిందంటూ ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫస్ట్ బాధితుడిని తానేనని గుర్తు చేశారు.మొక్కుబడిగా ఐదు రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించిందంటూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు రఘునందన్. నీటి అంశాలపై చర్చకు పాలక పక్షం మీనమేషాలు లెక్కిస్తే.. బీఆర్ఎస్ పార్టీ భయపడి పారిపోయిందని పేర్కొన్నారు. తమ సంఖ్య తక్కువ ఉన్నా గట్టిగా పోరాడి.. పాలక పక్షన్ని బీజేపీ నిలదీసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపి శాసనసభా పక్ష నేత మహేశ్వర రెడ్డిని అభినందిస్తున్నానని చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగింస్తుంటే.. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా సభలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పాలమూరు జిల్లా మీద, కృష్ణా జలాల మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఇదంటూ అధికార పార్టీ సభ్యులపై నిప్పులు చెరిగారు. కొంతమంది తమ పార్టీ నుంచి వలసపోతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆలోచించుకోవాలంటూ వలస నేతలకు ఈ సందర్భంగా ఆయన కీలక సూచన చేశారు. యెన్నెం శ్రీనివాస రెడ్డి కూడా తమ పార్టీ నుంచి వెళ్లిన వారేనని గుర్తు చేశారు. ఆలోచించుకోవాలంటూ ఆయనకు హితవు పలికారు.

# భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న రేవంత్ సర్కార్



**హైదరాబాద్ :**తెలంగాణలో విద్యా వ్యవస్థను, విశ్వవిద్యాలయాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. చదువులకు నిలయమైన యూనివర్సి టీలను లాక్కొని రియల్ దందా చేస్తూ, భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నారని ట్విటర్ వేదికలో మండిపడ్డారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రతిష్టాత్మక యూనివర్సిటీల భూములను టార్గెట్ చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం కాదు. భావితరాలకు జ్ఞానాన్ని అందించే పరిశోధనా కేంద్రాలని అన్నారు. వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.మొన్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం నుంచి బలవంతంగా 100 ఎకరాలకు పైగా భూములను లాక్కున్నారు. 60 ఏళ్లుగా ఎంతో కష్టపడి కాపాడుకుంటూ వస్తున్న ఔషధ, సుగంధ మొక్కల పరిశోధనా కేంద్రం లోని 60 ఎకరాలను పూర్తిగా ధ్వంసం చేశారు. ఎంతో విలువైన పరిశోధనా సంపద నేలమట్టమైంది.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాలకు పైగా అటవీ భూమిని తాకట్టుపెట్టి విధ్వంసం చేశారు. దీనివల్ల అక్కడి పర్యావరణ వ్యవస్థ చిన్నాభిన్నం కావడమే కాకుండా, మూగ జీవాల మనుగడకే ముప్పు వాటిల్లిందని వెల్లడిం చారు. తాజాగా మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయానికి చెందిన 50 ఎకరాలపై ప్రభుత్వం కన్ను, అదే పద్ధతిలో ఇక్కడి భూములను కూడా లాక్కోవాలని చూస్తోందనిఆరోపించారు.

# మధ్యప్రదేశ్ వాళ్లను అడ్డుకోవద్దు



**అమరావతి:** రాష్ట్రాలు, ప్రాంతాలు వేరైనా మనమంతా భారతీయులమని, దేశంలో ఎక్కడైనా నివసించే, పనులు చేసుకునే హక్కును రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ కల్పించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో మధ్యప్రదేశ్ మాండ్లా పార్లమెంటు సభ్యుడు, ఎస్సీ-ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ డాక్టర్ ఫగ్గన్ సింగ్ కులస్తేతో భేటీ అయిన సందర్భంగా పవన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా 'స్థానికేతరులు' అనే నెపంతో అభివృద్ధి పనులను లేదా వ్యాపారాలను అడ్డుకునే వారి పట్ల కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన హెచ్చరించారు.పుంగనూరులో గ్రానైట్ మైనింగ్ వివాదంఈ భేటీలో డాక్టర్ కులస్తే ఒక ఆందోళనకరమైన అంశాన్ని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం పరిధిలోని సదుంలో గ్రానైట్ మైనింగ్ కోసం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కొందరు వ్యక్తులు చట్టబద్ధంగా అనుమతులు పొందారు. అయితే, అక్కడ మైనింగ్ ప్రారంభించకుండా స్థానిక నాయకులు కొందరు అడ్డుతగులుతున్నారని, "ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ మైనింగ్ ఎలా చేస్తారు?" అంటూ బెదిరింపులకు దిగుతున్నారని ఆయన ఫిర్యాదు చేశారు. నిబంధనల ప్రకారం అన్ని అనుమతులు ఉన్నా, కేవలం ప్రాంతీయత పేరుతో పనులను ఆపడం సరికాదని ఆయన పేర్కొన్నారు

## అప్రెంటిషిప్ జాబ్ మేళా ఐ.టి.ఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)**మెదక్ పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి. ఐ కళాశాలలో ఈ నెల 9వ. తెదిన అప్రెంటిషిప్ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు .ఈ మేళాలో మహేంద్ర అండ్ మహేంద్ర లిమిటెడ్ ఆటోమోటివ్ డివిజన్ ఇండస్ట్రియల్ అప్రెంటిషిప్ కు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఐ.టి.ఐ లో ఫిట్టర్, ఎలక్ట్రిషి యన్, డిజిల్ మెకానిక్. మోటర్ మెకానిక్, వెల్డర్ మొదలైన ట్రేడ్లలో పాసైన అభ్యర్థులు ఆసక్తిగల నిరుద్యోగులు ఉదయం 10 గంటలకు తమ ఒర్జినల్ సర్టిఫిట్లు, ఆధార్ ధ్రువపత్రాలతో ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల కార్యాలయానికి హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం **8500464377** నెంబర్ను సంప్రదించగలరు

## కూకట్ పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప కి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెలువ



**కూకట్ పల్లి జనవరి 07 (వాస్తవ తెలంగాణ)** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిమ్మప్పను కూకట్ పల్లి జర్నలిస్టులు నాగరాజ్ యాదవ్, మహేందర్ నాయక్, శ్రావణ్ లు మర్యాదపూర్వకంగా కలసి శాలువ తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ట్రాఫిక్ నియంత్రణలో ఆయన అందిస్తున్న సేవలను ప్రశంసించారు. వారు మాట్లాడుతూ, కూకట్ పల్లి పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సిఐ తిమ్మప్ప తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నయని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, క్రమశిక్షణతో ట్రాఫిక్ నిర్వహణ చేపడుతున్నారని తెలిపారు. అనంతరం సిఐ తిమ్మప్ప ప్రజల సహకారంతో ట్రాఫిక్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని అన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి జనవరి 07 (వాస్తవ తెలంగాణ)** కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 1,43,500/- రూపాయలు మంజూరు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కుక్కల రమేష్, రామ్ మోహన్ రావు, నవాబ్ , జహంగీర్, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

## నీలంమధు ని కలిసిన నూతన సర్పంచులు

**- జిల్లా సర్పంచుల ఫోరమ్ గా ముదిరాజు బిడ్డ అభినందించిన నీలం మధు..**





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా నూతన సర్పంచుల ఫారం అధ్యక్షుడిగా మనోహరాబాద్ మండలానికి చెందిన కొనయపల్లి గ్రామ సర్పంచ్ మన్నే కళ్యాణ్ ముదిరాజ్ ఎన్నుకోవడం సంతోషంగా ఉందని నీలం మధు ముదిరాజ్ సంతోషం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నుకోబడిన మండల సర్పంచులు బుధవారం నాడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో పటాన్చెరులోని నీల మధు చిట్కుల్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షడిగా ఎన్నుకోబడిన కొనయపల్లి సర్పంచ్ మన్నె కళ్యాణ్ ముదిరాజు ను ఎన్నుకోవడం ముదిరాజుల గౌరవాన్ని మరింత పెంచడంపై మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిలీ లిపి ఆవిష్కరణ అంధుల పాలిట వరం కలెక్టర్

**- కేక్ కట్ చేసి లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాన్ని ప్రారంభించిన కలెక్టర్**

**- బ్రెయిలీ లిపి ఆవిష్కరణ అంధుల పాలిట వరమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.**





**వాసవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )** డా.లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం మహిళా స్త్రీ శిశు సంక్షమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా స్త్రీ శిశు సంక్షమ శాఖ అధికారిని హేమ భార్గవి, జిల్లాలోని అందులతో కలిసి కలెక్టర్ పాల్గొ న్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, బ్రెయిలీ లిపి ఆవిష్కరణ అంధుల పాలిట వరమని కొనియాడారు. విద్య ద్వారా దివ్యాం గులు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఈ లిపి మార్గదర్శ కమని, దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరిం చే దిశగా ప్రయత్నం చేస్తామని పేర్కొ న్నారు. అదరపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ అబశ్రీశ్రీదివ్యాంగులు ప్రధానంగా అంధులు ఆత్మ విశ్వాసంతో ముందుళ్లాలన్నారుజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదనపు ఎస్పీ మహేందర్ కొంత మంది అంధులను సన్మానించారు అంద ఉద్యోగులు సంఘం అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

**-ఎన్.శంకర్, మండల విద్యాధికారి**






**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని బుధవారం రోజున వెంకటాపూర్ గ్రామంలో గల ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలో ఆశ్రయ్-ఆకృతి మరియు క్వాల్కం(ఎన్ఆర్ఐ) సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలను డాక్టర్లు శివరాములు, భార్గవరావు మరియు ఆశ్రిత ఆధ్వర్యంలో నిర్వహించబడినట్లు మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.పాఠశాలలోని అందరూ విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలుకంటి ముక్కు చెవి మరియు గొంతు పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి తగిన సూచనలు అందించబడినట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం ఉండాలనే ఉద్దేశంతో ఆశ్రయ్-ఆకృతి మరియు క్వాల్కంఎన్ఆర్ఐ సంస్థ ముందుకొచ్చి ఈ సేవలను పూర్తిగా ఉచితంగా అందించడం అభినందనీయమని, ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ఆశ్రయ్-ఆకృతి మరియు క్వాల్కం ఎన్ఆర్ఐ సంస్థకు వైద్య బృందానికి మండల విద్యాధికారి ఎన్.శంకర్ కృతజ్ఞతలు తెలిపారు ఎన్ఆర్ఐ సంస్థ ద్వారా మన మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ముందు ముందు కూడా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.అనంతరం ప్రాథమిక పాఠశాల ఇస్త్రీతాబాద్ లో విద్యార్థులచే తెలుగు మరియు ఇంగ్లీష్ లలో చదివించి,వ్రాయించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్. శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు మహేందర్ జయంతి యూసుఫ్,టీచర్స్ సిఆర్పి రాజేశ్వర్ వైద్య సిబ్బంది ఎన్ఆర్ఐ సంస్థ ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి తెలిపారు.

# మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యం

**- ఫ్రాడ్ క ఫుల్ స్టాప్ - థింక్ బిఫోర్ యు క్లిక్ ప్రతి విద్యార్థి మరో ముగ్గురికి సైబర్ నేరల పై అవగాహనా కల్పించాలి.**

**- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ (ప్రతినిధి ఆంజనేయులు )** సైబర్ జాగ్రూకత దివస్ను పురస్కరించుకొని స్టాప్ సైబర్ క్రైమ్ అవగాహన ప్రచారం కింద, ఈ వారపు థీమ్ "మహిళల రక్షణ ఉ పిల్లల సంరక్షణ" ఆధారంగా, విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో మెదక్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ .ఎస్. మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేటింగ్ యాప్ల ద్వారా జరిగే మోసాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్ ఫ్రాడ్స్, ఆన్లైన్ ఫ్రాడ్స్, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా హ్యాకింగ్ వంటి వివిధ రకాల సైబర్ నేరాలపై వీడియోల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయో, వాటి వల్ల బాధితులకు కలిగే ఆర్థిక నష్టాలను ప్రత్యక్ష ఉదాహరణలతో వివరించారు.అలాగే మహిళలపై జరుగుతున్న సైబర్ నేరాలు ౹ ఆన్లైన్ వేధింపులు, సైబర్ స్టాకింగ్, బ్లాక్మెయిల్, డిజిటల్ దుర్వినియోగం వంటి అంశాలపై భయం లేకుండా, ఆలస్యం చేయకుండా వెంటనే ఫిర్యాదు చేయాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ .ఎస్. మహేందర్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో స్మార్ట్ఫోన్లు, సోషల్ మీడియా వినియోగం పెరిగిన కొద్దీ సైబర్ నేరాలు కూడా వేగంగా పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు మరియు యువత సైబర్ మోసాలకు సులభంగా బలవుతున్నారని పేర్కొన్నారు. డేటింగ్ యాప్లు, సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచుకుని నమ్మకం పొందిన అనంతరం మోసాలకు పాల్పడుతున్న ఘటనలు అధికంగా జరుగుతున్నాయని, అపరిచి తులపై వెంటనే నమ్మకం పెట్టుకోవద్దని సూచించారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని, అనుమానా స్పద లింకులు, కాల్స్, మెసేజ్లకు స్పందించవద్దని హెచ్చరిం చారు. ప్రతి విద్యార్థి తాను తెలుసుకున్న సైబర్ భద్రతా సమాచారాన్ని కనీసం ముగ్గురు స్నేహితులకు చేరవేయాలని పిలుపునిచ్చారు.ఏదైనా సైబర్ మోసానికి గురైతే భయపడకుండా వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్లైన్కు కాల్ చేయాలని లేదా వెబ్సైట్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. సమయానికి ఫిర్యాదు చేస్తే ఆర్థిక నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో సైబర్ నేరాల నివారణపై ప్రతిజ్ఞ చేయించి, సైబర్ మోసాలకు దూరంగా ఉండాలని, అనుమానా స్పద లింకులు క్లిక్ చేయకూడదని, బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరులుగా వ్యవహరించాలని అవగాహన కల్పించారు.సైబర్ అవగాహన క్విజ్ పోటీలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫిట్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్ర బోస్, కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, అధ్యాపకులు, సైబర్ క్రైమ్ సిబ్బంది సయ్యద్, సతీష్, సాయి కిరణ్, స్వప్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్, విబి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లులు రద్దుచేయాలి

**- సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరు యాత్ర జయప్రదం చేయండి.**

**- జనవరి 8న మెదక్ లోని పోస్టాఫీసు వద్ద యాత్ర ప్రారంభించనున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**




**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరు యాత్ర ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని సిఐటియు మెదక్ జిల్లా కార్యదర్శి అజ్జమరి మల్లేశం అన్నారు. యాత్రను ఉద్దేశించి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త ఉద్యమాన్ని సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల ఆధ్వర్యంలో జనవరి 8 నుంచి 18 తేదీ వరకు నిర్వహించబోతున్నామన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక కార్మిక రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాడన్నారు. ముఖ్యంగా కార్మికులకు సంబంధించిన చట్టాలను, రైతులకు సంబంధించిన చట్టాలను మార్పులు చేయడం జరుగుతుందన్నారు అందులో భాగంగానే 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోట్లుగా తీసుకువచ్చిందన్నారు కార్మిక వర్గం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న ఉపాధి హామీ చట్టంలో పెద్ద ఎత్తున మార్పులు తీసుకువచ్చిందన్నారు. తయారు చేశారన్నారు అదే రకంగా రైతులకు సంబంధించిన విత్తన చట్టాన్ని మార్చేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చేసిందన్నారు. ఒక మాటలో చెప్పాలంటే నరేంద్ర మోడీ పాలన అంతా కార్పొరేట్ శక్తులను కాపాడే విధంగా ఉందన్నారు. కాకులను కొట్టి గదులకు వేసిన మాదిరిగా వ్యవహరిస్తుందన్నారు. ఈ విధానాలపై ప్రజలను చైతన్యం చేసి పోరుబాట నడపడం కోసం మూడు సంఘాల సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాలు ఆధ్వర్యంలో 10 రోజులపాటు మెదక్ జిల్లాలో పోరుయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే రేపు మెదక్ జిల్లా కేంద్రం లోని పోస్ట్ ఆఫీస్ వద్ద పూరి యాత్ర ఉదయం 8:30 గంటలకు ప్రారంభం కాబోతుందన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు గారు రేపు ఈ యాత్రను ప్రారంభించబోతున్నారన్నారు. ఈ యాత్ర మెదక్ జిల్లాలోని 21 మండలాలు చుట్టూ తిరుగుతూ ప్రజల్ని రైతులని కార్మికుల్ని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక విధానాలపై చైతన్యం చేయడం కోసం ఈ యాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యాత్ర నాలుగు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా తిరిగి 11వ తేదీ నాడు రామాయంపేటలో ముగించబోతుందన్నారు. ఈ యాత్ర జయప్రదానికై కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. 19వ తేదీ నాడు జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున భారీ ప్రదర్శన, బహిరంగ సభ కూడా నిర్వహించబోతున్నామన్నారు. ఈ యాత్రలో కూడా కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి కళాని నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఓల్డ్ విలేజ్ భరత్ నగర్ రూ.13.25 కోట్లతో అభివృద్ధి పనులు

**సీఎం రేవంత్ రెడ్డి చొరవతో భారీగా నిధులు..**

**-ఉప్పల్కార్పొరేటర్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రజిత పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మురికివాడలు, ఓల్డ్ కాలనీల అభివృద్ధినే లక్ష్యంగా చేసుకొని కావాల్సిన నిధులను రాపడుతూ పనులు చేపడుతున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఉప్పల్ నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరు అవుతున్నట్టుగా చెప్పారు.నియోజకవర్గంలోని మురికివాడలు, ఓల్డ్ విలేజ్ ల అభివృద్ధిని ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ లోని ఓల్డ్ భరత్ నగర్ లో రూ.1.25 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను బుధవారం పరమేశ్వర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఏఈ రాజ్ కుమార్ తో కలిసి పరిశీలించారు.ఓల్డ్ భరత్ నగర్ లో డ్రైనేజీలు, సీసీ రోడ్లను, ఇతర అభివృద్ధి పనులను ఇప్పటికే రూ.12 కోట్లతో ప్రణాళికాబద్ధంగా చేపట్టినట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పరిధిలోని ఓల్డ్ కాలనీలను, మురికివాడలను సైతం అభివృద్ధి చేస్తున్నట్టుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో భూసం రఘునాథ్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, గొరిగే చిరంజీవి, సల్ల రాజేందర్ రెడ్డి, బింగి రమేష్, పప్పుది రాకేష్ రెడ్డి, నరసింహ గౌడ్, బాలరాజు గౌడ్, అన్నపురెడ్డి వెంకటరెడ్డి, దొడ్ల రాజు,తెలకల రామ్ రెడ్డి, తెలకల వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, దాసరి కనకయ్య, తెలకల సుధాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కిషోర్, ఓంకార్ ,బింగి రమేశ్ గౌడ్,చంద్ర శేఖర్ రెడ్డి, నవీన్ రామ్, లక్ష్మణ్, కిరణ్ ,విజయ్, కర్నాకర్, హరిష్, బర్ల పరమేష్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# తూప్రాన్ రాజకీయాల్లో వాడివేడి

**- టిఆర్ఎస్ లో చేరిన 20 మంది కాంగ్రెస్ నాయకులు**



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ పట్టణానికి చెందిన పోతరాజు ధనరాజ్ తో పాటు మరో 20 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరడం తూప్రాన్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది, కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరిన పోతరాజు ధనరాజ్ తో పాటు మరో 20 మంది కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు, ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు, మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి సంక్షమ పథకాలు గ్రామస్థాయిలో ప్రజలకు చేరాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలే తప్ప పనులు చేయడం లేదని ఎదవ చేశారు ప్రతాప్ రెడ్డి అన్నారు,చేయడం లేదని ఎద్దెవా చేశారు, అందుకే ప్రజలు అభివృద్ధి చేసిన బిఎ టిఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ సత్తా చాటుతుందని ఆయన అన్నారు

# మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి మరింత కృషి : నెమలి అనిల్ కుమార్



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా మల్లాపూర్ డివిజన్ లోని పలు సమస్యలకోసం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు కాలనీలనుండి వచ్చిన ప్రజానీకంతో ఈరోజు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ సమావేశం అయ్యారు,ఈ సందర్భంగా సమస్యలను ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం మరింత కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది .



# రాంపల్లి దళిత,బహుజన బిడ్డల భూముల పై సర్కారు నిరంకుశత్వం - బిజేపీ మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో పేద వర్గాల భూములపై కాంగ్రెస్ సర్కారు కన్ను పడి ఆయా భూములను గుంజుకునే కుట్ర బుద్ధి తో ప్రభుత్వం వ్యవహరిస్తుంది అని సుదర్శన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం నాగారం డివిజన్ రాంపల్లి గ్రామంలోని 388 సర్వే నెంబర్ లోని 150 కుటుంబాలు 70 సంవత్సరాలుగా పంటలు పండించి జీవనోపాధి పొందుతున్న భూములను గుంజుకుని సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పెట్టే చర్యలను ఖండిస్తూ అక్కడ నిరసన వ్యక్తం చేస్తున్న దళిత,బీసీ వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడడం జరిగింది.బాధితులతో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కి ఫోన్లో మాట్లాడించి భరోసానివ్వడము జరిగింది మరియు స్థానిక ఎమ్మార్వో కి ఈ చర్యలను మానుకొని పై అధికారులకు సరైన రిపోర్టు అందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.- అనేక సంవత్సరా లుగా ఈ వర్గాల ప్రజలు ఆరుతడి పంట లు మరియు వారి ద్వారా జీవనోపాధి పొందుతున్న అంశం అక్షర సత్యం. - ప్రభుత్వం జనావా సాలకు దూరంగా ప్రభుత్వ భూములు లభ్యత ఉన్నటువంటి ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన సివరెజ్ ట్రీట్మెంట్ ప్లాంటును చుట్టూ ఇల్లులు నిర్మించుకున్న ప్రాంతంలో ఏర్పాటు చేయడం మతి లేని చర్య.- ప్రభుత్వ రికార్డుల్లో నమోదయి శిష్యులు కూడా చెల్లించిన భూములకు ఇటీవల కాలంలో కొత్త చట్టాల పేరుతో వారికి భూముల్లో రికార్డులు నమోదు చేయకుండా కొత్త పాస్ బుక్కులు ఇవ్వకుండా ఈ కాజేసే ప్రయత్నాలను ప్రభుత్వాలు చేస్తున్నాయి..- ఇటువంటి దుర్మార్గపు చర్యలను బిజెపి పార్టీ ఖండిస్తుంది బాధితుల పక్షన అండగా ఉండి పోరాటం చేస్తాము అని బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి తెలిపారు.

# బీసీలకు చట్టబద్ధమైన ‘బీసీ సబ్ ప్లాన్ణ అమలు చేయాలి

**- తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్**

**- కాప్రా తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన మేడ్చల్**

**-మల్కాజిగిరి యూత్ ప్రెసిడెంట్ సింగం అరుణ్ పటేల్**


TELANGANA RAJYADHIKARA PARTY
SINGAM ARUN PATEL
Youth President Medchal-Malkajgiri Dist.
Cell: 9398932301
MAHESH GOUD
Youth General Secretary Medchal-Malkajgiri Dist.
Cell: 9493861840

వినతి పత్రం

తేది: 07/01/2026.

| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
|---|---|---|---|---|
| 2014 - 2015 | 4,311 | 1,090 | 3,221 | 74% |
| 2015 - 2016 | 4,897 | 1,073 | 3,823 | 78% |
| 2016 - 2017 | 4,622 | 2,692 | 1,930 | 41% |
| 2017 - 2018 | 5,070 | 2,866 | 2,204 | 43% |
| 2018 - 2019 | 5,764 | 3,544 | 2,220 | 39% |
| 2020 - 2021 | 4,429 | 2,900 | 1,440 | 33% |

Office Address: Plot No. 10/part, Survey No. 95, Second floor, FCI Godown Road, Near Cherlapally Railway station, Chanikyapuri colony, Mallapur, Medchal-Malkajgiri Dist., Hyderabad-500076,Telangana



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన ‘బీసీ సబ్ ప్లాన్ణను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ మేడ్చల్ఉమల్కాజిగిరి జిల్లా యూత్ ప్రెసిడెంట్ సింగం అరుణ్ పటేల్ బుధవారం కాప్రా తాసిల్దార్ బైరెడ్డి రాజేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగం అరుణ్ పటేల్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా బీసీలే ఉన్నారని, వారి సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు, చట్టపరమైన రక్షణ అత్యవసరమని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి ఇప్పటి వరకు బీసీల కోసం బడ్జెట్‌లో కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయకుండా మిగులు చూపడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీసీలకు ప్రతి బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 50 శాతం పైగా నిధులు కేటాయించాలన్నారు. బీసీల కోసం కేటాయించిన నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు ‘బీసీ సబ్ ప్లాన్ణకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. అలాగే విద్యా రంగంలో ప్రతి మండలంలో బహుజన గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలని, విదేశీ విద్యా నిధి పథకాన్ని మరింత సరళతరం చేయాలని సూచించారు. నిరుద్యోగ బీసీ యువతకు, సంప్రదాయ కుల వృత్తులపై ఆధారపడిన వారికి ఎలాంటి షరతులు లేకుండా సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల గణనలో బీసీలకు సంబంధించిన నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలని కోరారు. కేవలం నినాదాలతో కాకుండా, నిధులతో కూడిన చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ ద్వారానే బీసీలకు నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా మండల తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు అనూప్ కుమార్, శ్రీనాథ్ పటేల్, దేవేందర్, ఉమేష్, వంశీ, కిరణ్ పాల్గొన్నారు.

# శ్రీ చక్రి విద్యా నికేతన్ ఈ/ఎం హై స్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపూరం లో శ్రీ చక్రి విద్యా నికేతన్ ఈ/ఎం హై స్కూల్‌లో బుధవారం నిర్వహించిన 37వ వార్షికోత్సవ వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే అన్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షడు మహేష్ గౌడ్ , ప్రతాప్ రెడ్డి ,చక్రీ అలాగే యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం కలెక్టర్

**ఆర్థిక క్రమశిక్షణతో వచ్చే పంచాయతీ నిధులతో గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలి**
**పంచాయితీ పన్నువసూలలో లక్ష్యలు సాధించాలి**
**గ్రామాల్లో ఈనెల 8 నుంచి 11 వరకు పారిశుద్ధంపై స్పెషల్ డ్రైవ్**
**సర్పంచులకు- వార్డు సభ్యుల కు పంచాయతీరాజ్ చట్టం, గ్రామపంచాయతీ పాలనపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహణ**
**గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ**
**ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో కలెక్టర్ కీలక ఆదేశాలు.**
**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**






**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**గ్రామాల అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలతో సమీక్షంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు ,గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాభివృద్ధి లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.పారిశుద్ధంపై ఈ నెల 8 నుంచి 11 వరకు స్పెషల్ ట్రైన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన గ్రామపంచాయతీ సర్పంచులుగా వార్డు మెంబర్లుగా బాధ్యతలు చేపట్టిన వారికి గ్రామపంచాయతీ చట్టం, గ్రామాల అభివృద్ధి పై శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన సర్పంచ్ వార్డు మెంబర్ల ఎన్నికల ఖర్చు వివరాలను సమర్పించే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.. గ్రామ పంచాయతీలు ప్రజల నుండి ఆస్తి పన్ను (ఇంటి పన్ను), లైసెన్స్ ఫీజు,బిల్డింగ్ పర్మిషన్ ఫీజు,తై బజార్ ఫీజు వంటివి వసూలు చేయడంలో లక్ష్యలను సాధించాలని సూచించారు. గ్రామపంచాయతీ యాక్టుపై నూతన సర్పంచులకు, వార్డు మెంబర్లకు స్పష్టమైన అవగాహన పై పంచాయతీ కార్యదర్శులు గైడ్ చేయాలన్నారు. గ్రామాలలో బాల కార్మికులు , బాల్యవివాహాల, నిర్మూలన ధ్యేయంగాపనిచేయాలన్నారుమూఢనమ్మకాలపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించాలని సూచించారు, కుల ధృవీకరణ పత్రాలు జారీ విషయంలో పారదర్శకత అవసరమని వివరించారు, వికలాంగులకు, విడోలకు పింఛన్ మంజూరు విషయంలో అర్హత గల లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు, చాలామంది వికలాంగులు సదరం సర్టిఫైట్ పొందే విషయంలో ఇబ్బందులకు గురి అవుతున్నారని వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. దారిద్యరేఖకు దిగువన ఉన్న నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.
ఇందిరమ్మ ఇండ్లు పథకం వేగంగా జరిగే విధంగా చూడాలన్నారు. భర్తను కోల్పోయి విడోగా ఉన్న మహిళలకు భారత ప్రభుత్వం ద్వారా 20,000 ఆర్థిక సహాయం పొందే పథకానికి సంబంధించి నిధులు ఉన్నాయని దీనికి సంబంధించి విడోలకు సహాయం అందించాలన్నారు .
గ్రామాలలో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ చేపడతామని పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని తెలిపారు. గ్రామాలు పచ్చదనంతో కలకలాడాలంటే మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. గ్రామాలు పారిశుద్ధ్యం పచ్చదనంతో కళకళలాడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీఅధికారులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రమైన చలి నేపథ్యంలో పేద పిల్లలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు దుపట్ల పంపిణీ చేశారు.

**- మెడికల్ కళాశాల బిల్డింగ్ ఓనర్స్ డాక్టర్ శివ దయాల్ డాక్టర్ విజయకుమార్ వి సురేందర్, కాస సూర్యతేజ ,500 బ్లాంట్స్ వితరణ**



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, చలి కాలంలో పేద కుటుంబాలకు చెందిన పిల్లలు ఆరోగ్య సమస్యలకు గురికాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, భద్రత అత్యంత ప్రాధాన్యత అంశమని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు పేదల సహాయానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. దుప్పట్లు అందించిన వారిలో డిసిహెచ్ఎస్ శివ దయాల్, డాక్టర్ విజయ్ కుమార్, వి సురేందర్, కాస సూర్యతేజ తదితరులు ఉన్నారు .దుప్పట్లను బీసీ ఎస్టీ హాస్టల్లో వార్డెన్లకు అందజేయడం జరిగింది



# ప్రజల సమస్యలు తీర్చుతు

**- జనం మెచ్చిన ప్రజా నాయకుడిగా ఎదుగుతూ...**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**





కబ్జాకు గురైన నక్ష రోడ్డును ఎట్టకేలకు శ్రీకాంత్ రెడ్డి సాధించడంతో శ్రీకాంత్ రెడ్డిని ని ప్రశంసిస్తున్న గ్రామస్తులు, రైతులు, విద్యార్థులు ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వ నక్ష రోడ్డు కబ్జాకు గురి అయిన విషయాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ కు అధికారుల దృష్టికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధికారులతో సర్వే చేయించి రైతుల సహకారంతో అందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి రోడ్డు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి న కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి నీ గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. రెండు మండలాలు తూప్రాన్, శివంపేట సరిహద్దు గల గ్రామాలు గుండ్లపల్లి గ్రామపంచాయతీ శివారులో గల నర్సాపురం పల్లె నుండి వెంకటాపూర్ పిటి. వరకు ఉన్న నక్ష రోడ్డు కష్టాలను ఎట్టకేలకు రైతులకు, ప్రజలకు, విద్యార్థులకు తీరిన సమస్య. ఆయా గ్రామాలకు నక్ష రోడ్డు పూర్తి పూర్తి చేసినట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రైతుల సహకారంతో, గ్రామస్తుల సహకారంతో నూతనంగా రోడ్డును నిర్మించారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతో త్వరలో రోడ్డుకు నిధులు మంజూరు చేయించి పూర్తిగా వినియోగంలోకి తీసుకు వచ్చే విధంగా కృషి చేస్తానని శ్రీకాంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# కబ్జాకు గురైన ప్రభుత్వ నక్ష రోడ్డు

**గ్రామ సమస్యను తీర్చి రహదారి వేసిన శ్రీకాంత్ రెడ్డి**
**ప్రజల సమస్యలు తీర్చుతు..**
**జనం మెచ్చిన ప్రజా నాయకుడిగా ఎదుగుతూ...**







**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
కబ్జాకు గురైన నక్ష రోడ్డును ఎట్టకేలకు శ్రీకాంత్ రెడ్డి సాధించడంతో శ్రీకాంత్ రెడ్డిని ని ప్రశంసిస్తున్న గ్రామస్తులు, రైతులు, విద్యార్థులు ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వ నక్ష రోడ్డు కబ్జాకు గురి అయిన విషయాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ కు అధికారుల దృష్టికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధికారులతో సర్వే చేయించి రైతుల సహకారంతో అందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి రోడ్డు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి న కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి నీ గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. రెండు మండలాలు తూప్రాన్, శివంపేట సరిహద్దు గల గ్రామాలు గుండ్లపల్లి గ్రామపంచాయతీ శివారులో గల నర్సాపురం పల్లె నుండి వెంకటాపూర్ పిటి. వరకు ఉన్న నక్ష రోడ్డు కష్టాలను ఎట్టకేలకు రైతులకు, ప్రజలకు, విద్యార్థులకు తీరిన సమస్య. ఆయా గ్రామాలకు నక్ష రోడ్డు పూర్తి పూర్తి చేసినట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రైతుల సహకారంతో, గ్రామస్తుల సహకా రంతో నూ తనంగా రోడ్డును నిర్మించారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతో త్వరలో రోడ్డుకు నిధులు మంజూరు చేయించి పూర్తిగా వినియోగంలోకి తీసుకు వచ్చే విధంగా కృషి చేస్తానని శ్రీకాంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# కేసీఆర్ కోటలో హస్తం హవా

**- మెజార్టీ గ్రామాలలో కాంగ్రెస్ జయకేతనం**
**- కాంగ్రెస్ శ్రేణుల సమిష్టి కృషితోనే కాంగ్రెస్ అభ్యర్థుల విజయం : నీలం మధు ముదిరాజ్**
**- గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ సర్పంచ్ లకు ఘన సన్మానం**







**మనోహరబాద్ మండలం వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగిస్తూ మెజార్టీ స్థానాలలో జయకేతనం ఎగురవేయడం సంతోషకారమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం మెదక్ పార్లమెంటు పరిధిలోని సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన సర్పంచ్ లు, జిల్లా సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడిగా ఎన్నికైన మన్నె కళ్యాణ ను గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తో కలిసి నీలం మధు ను చిట్కుల్ ఎన్ఎంఆర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా విజయకేతనం ఎగురవేసిన సర్పంచ్ లను, ఉపసర్పంచ్లు, వార్డ్ సభ్యులను ఆయన అభినందించి ఘనంగా సత్కరించారు.గజ్వేల్ లో కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి ప్రజలు కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులకు పట్టం కట్టారని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థుల విజయంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తో పాటు కాంగ్రెస్ శ్రేణులు కృషి మరువలేనిదని కొనియాడారు. నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటు గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జీడిపల్లి గ్రామ సర్పంచ్ నర్సన్న గారి కృష్ణ, కొండాపూర్ గ్రామ సర్పంచ్ నూకల రాము యాదవ్, వెంకటాపూర్ అగ్రహారం గ్రామ సర్పంచ్ వెంకటేష్, గౌతోజిగూడా గ్రామ సర్పంచ్ నాగరాజు , ఉప సర్పంచ్ ఎర్ర నాగరాజు, భాస్కర్ యాదవ్, సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు..

# కీసరగుట్ట ఆలయ చైర్మన్ గా తటాకం వెంకటేష్ శర్మ ప్రమాణ స్వీకారం

**- మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్**
**- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్**
**- కీసరగుట్ట ఆలయ ఈవో కట్ట సుధాకర్ రెడ్డి**





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కీసర డివిజన్ బి1 కీసరగుట్టలోని శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామిని మేడ్చల్ఉమల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం చైర్మన్‌గా నియమితులైన తటాకం వెంకటేష్ శర్మ , ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని, ఆయనను శాలువాతో సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , ఆలయ ఈవో కట్ట సుధాకర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మాజీ జడ్పీ చైర్మెన్ మల్లిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ నరసింహ యాదవ్, గ్రంథలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భార్య వంట చేయకపోతే విడాకులివ్వాలా హైకోర్టు ఏం చెప్పిందంటే




హైదరాబాద్: భార్య, భర్తలు ఇద్దరూ ఉద్యోగులుగా ఉన్నపుడు వంట చేయకపో వడం, తల్లికి సహకరించలేదన్న కారణాలను క్రూరత్వంగా పరిగ ణించి వివాహాన్ని రద్దు చేయడం కుదరదని హైకోర్టు తేల్చి చెప్పి ంది. ఈ కారణంతో విడాకులు మంజూరు చేయలేమని స్పష్టం చేసింది. ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉద్యోగం చేస్తున్న భార్య వంట చేయకపోవడం అన్నది భర్తను హింసిస్తున్నట్లుగా చెప్పలేమని, ఇది క్రూరత్వం పరిధిలోకి రాదని ధర్మాసనం వెల్లడించింది. అలాగే అత్తకు వంట పనుల్లో సహక రించకపోవడం అన్నది ఆమెను హింసించినట్లు కాదని పేర్కొంది. ఈ కారణాల మీద వివాహాన్ని రద్దు చేయలేమంటూ సంచలన తీర్పును వెలువరించింది. ఈ మేరకు ఆమె భర్త చేసిన అప్పీల్‌ను హైకోర్టు కొట్టేసింది.కేసు పూర్వపరాలు : భార్య కారణంగా హింసకు గురవుతున్నానని, వివాహాన్ని రద్దు చేయాలని హైదరాబాద్ నగరంలోని ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి న్యాయస్థానంలో పిటిషన్? దాఖలు చేశారు. దానిని కిందికోర్టు కొట్టేసింది. దీంతో అతడు హైకోర్టులో అప్పీలు దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ నగేశ్ భీమపాకలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టి ఇటీవల తీర్పు వెలువరిస్తూ భర్త అప్పీలును కొట్టివేసింది. భర్త మధ్యాహ్నం 1 నుంచి రాత్రి 10 వరకు ఆఫీసు విధుల్లో ఉండగా, భార్య ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉద్యోగం చేస్తుందని, ఇలాంటప్పుడు ఉదయం వంట చేయలేదన్న కారణాన్ని క్రూరత్వంగా పరిగణించలేమంది. దాని ఆధారంగా విడాకులు మంజూరు చేయలేమని తెలిపింది.

దానిని క్రూరత్వంగా పరిగణించలేం : ఇంట్లో వంట పనుల్లో భార్య సహకరించకపోవడంతో తల్లికి తానే సాయం చేస్తున్నానని భర్త చెబుతున్నారని, అత్తకు కోడలు సహకరించనంత మాత్రాన దాన్ని అత్తను హింసించినట్లుగా పరిగణించలేమని న్యాయస్థానం తెలిపింది. తరచూ పుట్టింటికి వెళుతోందని, తమతో కలిసి ఉండటంలేదన్న దానిపై వివాహమై ఏడాది 9నెలలు కాగా, అందులో తనతో కలిసి ఉన్నది కేవలం 5 నెలలు అని ఒకసారి, 3 నెలలు మాత్రమే అని మరోసారి భర్త వాంగ్మూలం ఇచ్చారని భిన్న ప్రకటనలు ఇవ్వడానికి సరైన కారణం కూడా చెప్పలేదంది. పెళ్లయిన తర్వాత గర్భస్రావం కావడంతో తల్లిదండ్రుల వద్ద ఉండటాన్ని క్రూరత్వంగా పరిగణించలేమంది. తల్లిదండ్రులతో కలిసి ఉంటుందన్న కారణంగా విడాకులు మంజూరు చేయలేమంది.పిటిషనర్ అప్పీలును కొట్టేసిన న్యాయస్థానం : భార్య తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరెస్ట్ జరిగితే దాన్ని భార్య వేధిస్తోందని చెప్పలేమంది. తల్లిదండ్రుల నుంచి వేరు కాపురం పెట్టాలన్నది క్రూరత్వం కిందే వస్తుందని సుప్రీంకోర్టు చెప్పినప్ప టికీ అది ఆయా కేసులోని వాస్తవాల ఆధారంగా వర్తిస్తుందని, ప్రస్తుత కేసులో అలాంటి ప్రతిపాదన భార్య చేయలేదని, ఆమె తరపు న్యాయవాది సలహా ఇచ్చినందున దాన్ని క్రూరత్వంగా పరిగణించలేమంది. దైనందిన జీవితంలో చిన్నచిన్న చికాకులు, గొడవలు మానసిక క్రూరత్వంగా పరిగణి ంచి విడాకులు మంజూరు చేయడానికి సరిపోవని, దీర్ఘకాలికంగా హింస కొనసా గుతూ కలిసి జీవించడం సాధ్యం కాదన్నపుడే క్రూరత్వంగా పరిగ ణించాల్సి ఉంటుందంటూ సమర్‌గోష్ వర్సెస్ జయగోష్ కేసులో సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందని పేర్కొంది. అందువల్ల ప్రస్తుత కేసులో భర్త చేసిన ఆరోపణలను క్రూరత్వంగా పరిగణించి విడాకులు మంజూరు చేయలేమంటూ అప్పీలును కొట్టివేసింది. విడాకులపై సుప్రీం ఆసక్తికర వ్యాఖ్యలు : గతంలో ఓ తీర్పు సందర్భంగా వివాహ బంధంపై సుప్రీంకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల బంధం అనేది పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని ఓ పిటిషన్ విచారణ సందర్భంగా పేర్కొంది. తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. వివాహ బంధం అనేది పరస్పర విశ్వాసం, సహచర్యం, భాగస్వామ్య అనుభవాల పునాదులపై నిర్మితమై ఉంటుందని కేసు విచారణ సందర్భంగా వ్యాఖ్యానించింది.

# ఐబొమ్మ రవికి షాక్ ఆ ఐదు కేసుల్లోనూ




హైదరాబాద్:సినిమాల పైరసీ కేసులో అరెస్టైన ఇమంది రవి అలియాస్ ఐ బొమ్మ రవికి నాంపల్లి కోర్టు షాక్ ఇచ్చింది. అతడి బెయిల్ పిటిషన్లను కొట్టి వేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో అతడిపై ఐదు కేసులు నమోదు అయ్యాయి. ఈ ఐదు కేసుల్లో తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ రవి కోర్టును ఆశ్రయించాడు. తాజాగా, ఈ బెయిల్ పిటిషన్‌లపై నాంపల్లి కోర్టు విచారణ జరిపింది. కేసు దర్యాప్తు దశలో ఉందని, అతను విదేశాల్లో పౌరసత్వం కలిగి ఉన్నాడని పోలీసులు కోర్టుకు తెలిపారు. బెయిల్ ఇస్తే దేశం దాటిపోయే అవకాశం ఉందని కోర్టుకు విన్నవించారు. దీంతో కోర్టు రవి బెయిల్ పిటిషన్‌లను కొట్టి వేసింది.కస్టడీ రిపోర్టులో కీలక విషయాలు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు గత బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగు చూశాయి. ఐబొమ్మ రవి రెండు రకాలుగా సినిమా ప్రింట్‌అబశ్రీశ్రీలను కొనుగోలు చేశాడు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఐబొమ్మ రవి తన సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు తెలుసుకున్నారు.

# కీలక పరిణామం ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రికి నోటీసులు



హైదరాబాద్:ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండల్ రావుకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అంతేకాదు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొడుకు సందీప్ రావుకు కూడా నోటీసులు ఇచ్చారు. (బుధవారం) మధ్యాహ్నం ఒంటి గంటకు జూబ్లీహిల్స్ పీఎస్‌కి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. 9 గంటల పాటు నవీన్ రావు విచారణరెండు రోజుల క్రితం ఎమ్మెల్సీ నవీన్ రావును సిట్ అధికారులు విచారించారు. దాదాపు 9 గంటల పాటు విచారణ సాగింది. ఉదయం 11 గంటలకు మొదలైన విచారణ రాత్రి 8 గంటల వరకు సాగింది. బీఆర్ఎస్ పెద్దలతో ఉన్న ఆర్థిక సంబంధాల గురించి నవీన్ రావును అధికారులు విచారించినట్లు సమాచారం. విచారణ అనంతరం నవీన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. గతంలో విచారణకు హాజరయ్యానని, అప్పట్లో మూడు గంటల పాటు అధికారులు తనను విచారించారని చెప్పారు. అప్పుడు చెప్పిన విషయాలనే ఇప్పుడు కూడా చెప్పానని అన్నారు. విచారణకు సహకరించానని, మళ్లీ పిలిచినా కూడా వస్తానని స్పష్టం చేశారు.

# కవిత కొత్త పార్టీ అంశంపై గుత్తా కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ :తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మారుస్తానంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉగాది నాటికి కొత్త పార్టీపై ప్రకటన చేస్తానని తెలిపారు. ఈ క్రమంలో తెలం గాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కవిత కొత్త పార్టీ అంశంపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ స్థాపించి... మను గడ సాధించడం కష్టమన్నారు. ఇప్పటికే చాలా రాజకీయ పార్టీలు న్నాయని. పార్టీలు పెట్టి నిలబెట్టుకోవడం అంత సులభం కాదన్నారు.గుత్తా సుఖేందర్ రెడ్డి బుధవారం నాడు మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ. 'ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ స్థాపించి. దాన్ని నిలబెట్టుకోవడం సామాన్యమైన అంశం కాదు. గతంలో చిరంజీవి, దేవేందర్ గౌడ్ పార్టీలు పెడితే ఏమయ్యాయో చూశాం కదా' అన్నారు. అలానే కవిత రాజీనామాపై స్పందిస్తూ. రాజీనామన్నారు. సభ్యులు కాకుండా ఇతరులు ఇస్తే ఆమోదం తెలప లేమన్నారు. కవిత ఇన్‌పర్సన్ ఇచ్చారు. అందుకే ఆమోదం తెలిపాను," అన్నారు గుత్తా సుఖేందర్ రెడ్డి.'ముందుగా ఆమె తన పీఏ ద్వారా రాజీనామా పంపారు. దీని గురించి మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. ఇలా చేస్తే రాజీనామా ఆమోదించలేము అన్నారు. ఆ తర్వాత ఆమె నేరుగా కలిసి రాజీనామా ఆమోదించాలని కోరారు. అలానే తనకు ఒక్కసారి మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు. రాజీనామా చేసే వారి ఎవరికైనా మాట్లాడే అవకాశం ఇవ్వాలి. కవిత విషయంలో కూడా అదే చేశామన్నారు' గుత్తా సుఖేందర్ రెడ్డి.రాజీనామాకు గల కారణాలను కవిత చెప్పలేదన్నారు గుత్తా. 'ఆమె రాజీనామాను నేను అడ్డుకోలేను... అది ఆమె వ్యక్తిగత అభిప్రాయం. అయితే ఇటీవలే సెషన్‌కి వచ్చినప్పుడు... ఒకసారి ఆలోచించుకోమని సూచించాను. కానీ కవిత అందుకు అంగీకరించలేదు, తన రాజీనామాను ఆమోదించాలని కోరారు. ఆమె నిర్ణయం మేరకే కవిత రాజీనామాను ఆమోదించాను'అని తెలిపారు. మంగళవారం కవిత రాజీనామాను ఆమోదించారు.

# తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేసేలా సంక్రాంతి కార్యక్రమాలు

హైదరాబాద్: ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతు న్నామని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజా న్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ణ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15

# శంషాబాద్ విమానాశ్రయంలో కలకలం కిలో హైడ్రోపోనిక్ గంజాయి పట్టివేత




హైదరాబాద్ : హైదరాబాద్ లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం మరోసారి డ్రగ్స్ కలకలంతో వార్తల్లో నిలిచింది. అధికారులు ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా, నిఘా పెంచుతున్నా కేటుగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో మత్తు పదార్థాలను తరలించే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా విదేశాల నుండి వచ్చిన ఓ విమానంలో భారీగా 'హైడ్రోపోనిక్ గంజాయి' పట్టుబ డటం సంచలనంగా మారింది.థయ్‌లాండ్‌లోని ఫుకెట్ నగరం నుండి శంషాబాద్‌కు వచ్చిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమాన ంలో ఈ అక్రమ రవాణా బయటపడింది. విమానం ల్యాండ్ అయిన తర్వాత కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేపట్టగా, ప్రయా ణికులు కూర్చునే సీట్ల కింద ఈ డ్రగ్స్ దాచినట్లు గుర్తించారు. విమానంలోని సీట్ నంబర్ 16 మరియు 17 కింద ప్యాట్లలో దాచి ఉంచిన సుమారు ఒక కిలో హైడ్రోపోనిక్ గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విమానం దిగే సమయంలో దొరికిపోతామనే భయంతో నిందితులు ఆ గంజాయిని అక్కడే వదిలేసి వెళ్ళిపోయినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సాధారణ గంజాయితో పోలిస్తే ఈ హైడ్రోపోనిక్ గంజాయి చాలా ఖరీదైనది మరియు శక్తివంతమైనది. ప్రస్తుతం ఆ సీట్లలో ప్రయాణించిన వారు ఎవరు? వారు ఎక్కడి నుండి వచ్చారు? అనే వివరాలను సేకరించే పనిలో అధికారులు ఉన్నారు. నిందితులను పట్టుకునేందుకు విమాన ప్రయాణికుల జాబితాను మరియు సిసిటివి ఫుటేజీని పరిశీలిస్తున్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు

- జర్నలిస్టుల సంక్షమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది ఎమ్మెల్యే రోహిత్ రావు



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )మెదక్ టౌన్ జర్నలిస్టుల సంక్షమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. . మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముప్పై నాలుగు మందిజర్నలిస్ట్ లకు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేష్ గౌడ్ అధ్యక్షతన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఇళ్ల పట్టాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్ట్ బాధలు నాకు తెలుసునని,మీకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన నేనున్నానని భరోసానిచ్చాడు. ప్రభుత్వం అక్రిడేషన్ లు కూడా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటుందని చెప్పరు. గతంలో పాలకులు జర్నలిస్టుల శ్రేయస్సుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కానీ తాము జర్నలిస్టుల సంక్షమం కోసం ప్రత్యేక కృషి చేస్తామని చెప్పారు. జిల్లా కేంద్రంలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులు ఉన్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేష్ గౌడ్ తన దృష్టికి తీసుకు వచ్చాడని, వారికి కూడా డబుల్ బెడ్రూం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆదేశించినట్టు చెప్పారు. పట్టాలు రాలేదని నిరాశ చెందవద్దని, అందరికీ త్వరలో అందిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ను జర్నలిస్ట్ లు .ఘనంగా సన్మానించారు. ముందుగా ఎమ్మెల్యే కలెక్టరేట్ వద్ద ఓ కార్యక్రమంలో పాల్గొన్న విషయం తెలుసుకున్న జర్నలిస్ట్ లు కలెక్టరేట్ వద్ద కు వెల్లి భారీ బైక్ ర్యాలీ తో క్యాంప్ కార్యాలయానికి తీసుకు వచ్చారు. ఆ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్ బాబుప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు లు గోపాల్ గౌడ్, సురేందర్ రెడ్డి, ఎలెక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు బొందుగుల నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్ లు ప్రకాశ్, జాల శ్యామ్, సుధం రాజశేఖర్, నాగరాజు శర్మ ఆంజనేయులు .రియాజ్ రహమత్ . సంగమేశ్వర్ రామకృష్ణ గౌడ్, రాజా గౌడ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డికి నోటీసులు



హైదరాబాద్ :తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో అనూహ్య మలుపు చోటుచేసుకుంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) అధికారులు.. ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డికి నోటీసులు జారీ చేయడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపుతోంది. కేవలం అధికార పక్షమే కాకుండా.. విపక్ష నేతలకు కూడా నోటీసులు అందడంతో ఈ దర్యాప్తు కీలక దశకు చేరుకు ంది. అదే సమయంలో బీఆర్ఎస్ నేతలు చిరుమర్తి లింగయ్య, జైపాల్ యాదవ్‌లకు కూడా సిటి నోటీసులు ఇచ్చింది. ఈ వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది.తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్లుగా భావిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్న సిట్.. తాజాగా ముగ్గురు కీలక వ్యక్తులకు నోటీసులు జారీ చేసింది. కొండల్ రెడ్డి, జైపాల్ యాదవ్, చిరుమర్తి లింగయ్యలను జనవరి 8వ తేదీన ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో.. ఆయనతో పాటు ఆయన సోదరుడు కొండల్ రెడ్డి ఫోన్‌ను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్‌కు గురైన బాధితుడిగా కొండల్ రెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు సిట్ అధికారులు ఈ నోటీసులు ఇచ్చినట్లు సమాచారం.బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్ (కల్వకుర్తి), చిరుమర్తి లింగయ్య (నకిరేకల్)లకు కూడా సిట్ అధికారులు నోటీసులు అందించారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న రాజకీయ కోణాలు, ఆ ఆదేశాలు ఎక్కడి నుంచి వచ్చాయనే అంశంపై వీరిద్దరినీ ప్రశ్నించే అవకాశం ఉంది. ఇదే కేసులో ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండలరావు.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుమారుడు సందీప్ రావులకు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారం ఎవరికి చేరింది, దీని వెనుక ఉన్న మాస్టర్ మైండ్ ఎవరు అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలి



మహబూబ్ నగర్ : రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మహబూబ్ నగర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన వారికీ ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.పోటీకి అవకాశం రానివారికి భవిష్యత్ లో మంచి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మహబూబ్‌నగర్ కార్పొరేషన్ ఏర్పాటయ్యిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లేని లోటు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. గ్రామాల్లో పర్యటనకు వెళ్తే ప్రజలు సమస్యలు ఏకరువు పెడుతున్నారు.మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమాను వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లో విద్య, వైద్యం, ఉపాధి రంగలకు ప్రాధాన్యత ఇచ్చామని, మెడికల్ కాలేజీ తో పాటు వేయి పడకల అస్పత్రి తీసుకువచ్చామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణంలో ఉన్న పనులు చాలా వరకు ఆగిపోయాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని పూర్తి చేయలేదని విమర్శించారు.ప్రభుత్వ నిర్లక్ష్యన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు హితబోధ చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే నిలిచిన అభివృద్ధి పనులు పూర్తి చేయడంతో పాటు హైదరాబాద్ తో సమంతరంగా మహబూబ్ నగర్ అభివృద్ధి చేస్తామన్నారు. పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ఆంధ్ర ప్రాంతానికి మేలు చేసేవిధంగా కాంగ్రెస్ పాలన సాగుతుందని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు.

## త్వరలోనే పేరూరు ప్రాజెక్టు కాలువ పనులు



**రాప్తాడు(అనంతపురం):** పేరూరు ప్రాజెక్టు కాలువ పనులను ఈ నెలలోనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గంగులకుంటలో మంగళవారం పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి ఆమె హాజరయ్యారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.13.05 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదిని ప్రారంభించారు. విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో పట్టాదారు పాసుపుస్తకాలు, హద్దురాళ్లపై జగన్ తన బొమ్మ వేసుకునేందుకు చూపిన శ్రద్ధ భూసమస్యల పరిష్కారంపై చూపలేదని విమర్శించారు. పేరూరు ప్రాజెక్టు విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు, జగన్ పత్రిక కథనాలపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా ద్వారా నీరు అందించే పనులకు 2018లో టీడీపీ ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. అదే ఏడాది పనులు ప్రారంభించామని, రైతుల నుంచి భూమి సేకరించామని అన్నారు. కొంతవరకూ రైతులకు పరిహారం కూడా ఇచ్చామన్నారు. ఆ తర్వాత ఆరు నెలలకే వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైందన్నారు. గత ఐదేళ్లలో ప్రాజెక్టు విషయంలో తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. ఇక్కడున్న తోపు ఏదో చేస్తా మంటూ జగన్ రెడ్డితో చేయించారని అన్నారు. ఉన్న రిజర్వాయర్లను రద్దు చేసి మరో రెండింటిని తీసుకొచ్చారని మండిపడ్డారు. భూములిచ్చిన రైతులకు పరిహారం త్వరలో ఇస్తామని తెలిపారు.

## అమరావతిలో రెండో విడత భూ సమీకరణ ప్రారంభించిన మంత్రి నారాయణ

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రైతులకు మంత్రి నారాయణ శుభవార్త చెప్పారు. ఇవాళ రెండో విడత భూ సమీకరణ ప్రారంభంకాగా.. తుళ్లూరు మండలం వడ్డమానులో మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్అబశ్రీశ్రీతో కలిసి పర్యటించారు.. భూ సమీకరణనను ప్రారంభించారు. ఈ క్రమంలో అమరావతి రైతులకు రుణమాఫీపై కీలక ప్రకటన చేశారు. గతంలో అమరావతి ప్రాంతంలో జరిగిన భూసమీ కరణలో భాగంగా.. స్థానిక రైతులకు రుణమాఫీ చేశామని తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ గుర్తు చేశారు. రైతులు తమ భూము లపై తీసుకున్న రుణాలను గతంలో రూ.1.5 లక్షల వరకు ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. ఇప్పుడు కూడా రుణమాఫీ చేయాలని ఆయన కోరారు. అయితే తాను ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఈ విషయమై మాట్లాడానని.. ఆయన దీనికి అంగీకరించారని మంత్రి నారాయణ తెలిపారు. ఈ నెల (జనవరి) 6 వరకు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించారు. అయితే రూ.1.50 లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు.ఇవాళ అమరావతిలో రెండో విడత భూ సమీకరణ మొదలైంది. తుళ్లూరు మండలం వడ్డమానులో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌తో కలిసి ఈ ప్రక్రియను ప్రారంభించారు. రాజధాని రైతుల నుంచి అంగీకార పత్రాలను తీసుకుంటున్నారు. ఏపీ ప్రభుత్వం 16,666.57 ఎకరాలను తుళ్లూరు, అమరావతి మండలాల్లోని ఏడు గ్రామాల నుంచి సేకరించనుంది. ఈ భూమిని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ పరిశ్రమలు, రైల్వేట్రాక్, ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణాల కోసం సేకరిస్తున్నారు. రైతులకు కేటాయించే స్థలాల అభివృద్ధికి అమరావతి అథరిటీ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. లేఅవుట్లలో ముందుగా రెండు వరుసల రహదారులు, విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి, వీలైనంత త్వరగా రైతులకు వారి స్థలాలను అప్పగించాలని అధికారులు యోచిస్తున్నారు. అమరావతి అభివృద్ధిలో ఇది ఒక కీలకమైన అడుగు.వైఎస్సార్‌సీపీ గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లడం, వరల్డ్ బ్యాంక్‌కు నిధులు విడుదల చేయవద్దని లేఖలు రాయడం వంటివి ఆ పార్టీకి అలవాటుగా మారిందని శ్రావణ్ కుమార్ ఆరోపించారు. రాజధాని నిర్మాణానికి అడ్డుపడిన జగన్‌కు ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పారన్నారు. ఆయన చేసిన అన్యాయం పై రైతులు నిరసన తెలిపారని చెప్పారు. రాజధానిలో రెండో విడత భూసమీకరణ సందర్భంగా వడ్డమానులో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆర్థికపరమైన అంశాల్లో కేంద్రాన్ని ఒప్పించి సీఎం చంద్రబాబు నిధులు తీసుకొచ్చార న్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అన్ని విధాలుగా ఆయన కృషి చేస్తున్నారని చెప్పారు. రాజధాని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం అడ్డుకుందని.. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై కూడా దృష్టి సారించి.. గ్రామాల్లోని అంతర్గత రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణను ఎమ్మెల్యే కోరారు. హరిశ్చంద్రపురం ఈనాం భూముల విషయం లోనూ ఒక నిర్ణయం తీసుకోవాలన్నారు. తాడికొండ నియోజ కవర్గంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించిన మూడు గ్రామా ల్లో అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి అన్నారు. భూ సమీకరణ కోసం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే, మంత్రిని స్థానిక రైతులు ప్రశ్నించారు.. అమరావతికి చట్టబద్ధతతో పాటుగా అభివృద్ధి పనులపై ప్రశ్నించారు. మంత్రి నారాయణ, ఎమెమ్మెల్యే శ్రావణ్‌కుమార్ వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు..



## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం సిట్ చేతికి ఆ రిపోర్ట్



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుల మొబైల్ ఫోన్లకు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌రిపోర్ట్ మంగళవారం కోర్ట్‌కు చేరింది. (బుధవారం) కోర్టు నుంచి ఆ రిపోర్టును సిట్ తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఆ రిపోర్ట్ ద్వారా ఏం బయటపడుతుందో అని నాయకులు, అధికారులు ఆందోళన చెటందుతున్నా ంలిక్కర్ స్కామ్ బయటపడటంతో గతంలో ఫోన్లను నిందితులు నాశనం చేశారు. ఆ ఫోన్లలోని డేటా, కాల్ రికార్డులు, డిలీట్ చేసిన ఫైల్స్ తదితర డిజిటల్ ఆధారాలపై ఫోరెన్సిక్ విశ్లేషణ పూర్తయింది. ఆధునిక సాంకేతిక ద్వారా నాశనం అయిన డేటాను ఫోరెన్సిక్ టీమ్ రికవరీ చేసినట్టు సమాచారం. ఆ రిపోర్ట్ సిట్ చేతికి అందితే కీలక విషయాలు బయటపడే అవకాశం ఉంది ఈరిపోర్ట్ లిక్కర్ స్కామ్ కేసులో కీలకంగాఅవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పరిశీలించిన సీఎం ఉన్నతాధికారులతో సమీక్ష



**అమరావతి, జనవరి 07:** పోలవరం ప్రాజెక్టులో 87 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని.. గడువులోగా మిగిలిన పనులు పూర్తి చేయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఎడమ కాలువ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. కుడి కాలువ ద్వారా కొల్లేరు ప్రాంతాలకు సైతం నీరు వెళ్లేలా చూడాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. ప్రాజెక్ట్ నిర్మాణ పనులపై ఉన్నతాధికారుల నుంచి ఆయన ఆరా తీశారు. అనంతరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా జరుగుతున్న పనులపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. నిర్వాసితుల పునరావాసంతోపాటు ఆర్ అండ్ ఆర్ పనులపై దృష్టి కేంద్రీకరించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మే మొదటి వారంలో మళ్లీ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను తనిఖీ చేస్తానని వారికి సీఎం చంద్రబాబు తెలిపారు.ఈ సమీక్ష అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు రాజమండ్రి నుంచి నేరుగా న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. రాత్రికి కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు నాయుడు డిన్నర్ మీటింగ్ జరగనుంది. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకు వెళ్లనున్నారని తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వేగవంతం చేయడంతోపాటు.. ఈ ప్రాజెక్ట్ నిర్మించడం వల్ల తమకు భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయంటూ పలు రాష్ట్రాలు ఇప్పటికే న్యాయ స్థానాలను ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో ఈ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం నిర్దేశించుకున్న లక్ష్యం కంటే ముందే పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కేంద్రాన్ని సీఎం చంద్రబాబు కోరే అవకాశం ఉందనే ఒక ప్రచారం సైతం సాగుతోంది.ఈ భేటీ ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు.. ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంటారు. రాత్రి 11.00 గంటలకు ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీ నుంచి ఆయన బయలుదేరి.. విజయవాడకు చేరుకుంటారు. అర్ధరాత్రి 1:30 గంటలకు ఉండవల్లిలోని ఆయన నివాసానికి సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ పిల్.




**అమరావతి:**ఏపీ హైకోర్టులో మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేయొద్దని పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి దాఖలు చేసిన పిల్‌ను ఏపీ హైకోర్టు పరిగణిలోకి తీసుకుంది. బుధవారం దీనిపై విచారణ జరిపిన హైకోర్టు మెడికల్ కాలేజీ వ్యవహారంలో గతంలో దాఖలైన పిటిషన్లన్నింటినీ కలిపి ఒకేసారి విచారిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వంతో పాటు ప్రతివాదులందరికి నోటీసులు జారీ చేసింది.అయితే పిల్‌లో వైసీపీ దాఖలు చేసిన పిల్‌లో కీలక అంశాలు ఉచింది. రాష్ట్రంలో ఉన్న 17 మెడికల్ కలశాలలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడవాలని వైసీపీ పేర్కొంది. ఆయా కాలేజీల్లో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం ఉండకూడదని కోరింది. ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా మెరుగైన వైద్యం అందించటానికి వీటి ఏర్పాటు చేసినట్టు వైసీపీ తెలిపింది. మెడికల్ కాలేజ్ ల నిర్వహణ బడ్జెట్ ప్రభుత్వానికి భారం లేకుండా అప్పటి ప్రభుత్వం విధానాలను రూపొందించిందని తెలిపింది.మెడికల్ కళాశాలల్లో కొన్ని సీట్లను మాత్రమే డొనేషన్ కి కేటాయించి ఆ డబ్బును ఆసుపత్రులకు వాడే విధంగా మార్గదర్శకాలు అప్పటి ప్రభుత్వం రూపొందించినట్టు తెలిపారు. అందుకే ప్రభుత్వం చేపట్టిన టెండర్ల ప్రక్రియ నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరింది.ౡూ వల్ల వైద్య విద్య దూరం అవటమే కాకుండా విద్యా, వైద్యం పేద ప్రజలకు దక్కకుండా కొనుక్కునే పరిస్థితి వస్తుందని వైసీపీ పేర్కొంది.

## పవన్ కళ్యాణ్‌ను కలిసిన మద్యప్రదేశ్ ఎంపి పుంగనూరు నేతలపై ఫిర్యాదు



**పుంగనూరు :** పుంగనూరులో మధ్యప్రదేశ్ వాసుల సమస్యపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. అధికార యంత్రాంగం వారి కి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.రాష్ట్రాలు, ప్రాంతా లు వేరువేరైనా మనమంతా భారతీయులమని.. ఏ రాష్ట్రం వారు ఏ రాష్ట్రంలో అయినా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అలాగే ఏ రాష్ట్రానికి చెందిన వారైనా, ఎక్కడైనా పనులు చేసుకోవచ్చని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. స్థానికేతరుల పేరుతో అనుమతులు ఉన్నా పనులు చేయకుండా అడ్డు తగిలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అసలు విషయానికి వస్తే.. బుధవారం రోజున వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను.. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మాండ్లా ఎంపీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ డాక్టర్ ఫగ్గన్ సింగ్ కులస్తే మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమాఎ శంలో ఎస్సీ, ఎస్టీల సంక్షమానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం పరిధిలోని సదుంలో మధ్య ప్రదేశ్ వాసులు గ్రానైట్ మైనింగ్ కోసం అనుమతులు పొందా రని, అయితే స్థానిక నాయకులు మైనింగ్ ప్రక్రియను అడ్డుకుంటున్నారని కులస్తే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేశారు.ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ మైనింగ్ ఎలా చేస్తారంటూ బెదిరింపులకు దిగుతున్నారని పవన్ కళ్యాణ్ దృష్టికి తెచ్చారు. దీంతో ఈ వ్యవహారంపై పవన్ కళ్యాణ్ స్పందించారు. అలాంటి బెదిరింపు చర్యలకు పాల్పడే వారి పట్ల కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. అనుమతులు ఉన్న వారు నిబంధనలు ప్రకారం మైనింగ్ చేసుకునే ప్రక్రియను అధికార యంత్రాంగం చూస్తుందని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. సదుంలో అనుమతులు పొందిన వారే మైనింగ్ చేసుకు నేలా చర్యలు తీసుకుంటామన్నారు.గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టు మరోవైపు ఏపీలో తీర ప్రాంత అడవుల రక్షణతో పాటుగా ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడానికి గ్రేట్ గ్రీన్ వాల్,గ్రీన్ కవర్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. జనవరి నెలాఖరు లోపు దీనికి సంబంధించిన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అనుబంధంగా ఉండే అన్ని ప్రభుత్వ విభాగాలతో ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు పవన్ కళ్యాణ్ సూచించారు.

## నూటికి నూరు శాతం ఈ క్రాప్ చేస్తున్నాం: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి:** గత ఏడాది మిర్చి సీజన్‌లో చాలా ఇబ్బందులు వచ్చాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఆ సమస్యలను పరిష్కరించి, ముందస్తు చర్యలు తీసుకోవడానికి సమీక్ష సమావేశం పెట్టామని ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. గత ఏడాది విపరీతంగా మిర్చి పండించారు. ధర అధికంగా ఉండటంతో ఎక్కువ సాగు చేశారు. ఈ ఏడాది ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తే మంచి ధరలు ఉంటాయో ఆ స్థాయిలోనే మిర్చి సాగు చేసేలా అవగాహన కల్పించమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. గత ఏడాది1,90,000 హెక్టార్లలో సాగు చేస్తే ఈ ఏడాది 1,06,000 హెక్టార్లలో సాగు చేశారు.మొక్కజొన్న సాగుకు రైతులు వెళ్లారు. గత ఏడాది కోల్డ్ స్టోరేజ్‌లో మిర్చి పెట్టినా రుణాలు ఇవ్వలేదుఅబశ్రీశ్రీ. ఈ ఏడాది కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టుకున్న మిర్చికి రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుండి మిర్చి గుంటూరు యార్డుకు వస్తుంది. మిర్చి సాగు చేసిన రైతుల వివరాలు రికార్డు చేస్తున్నాం. నూటికి నూరు శాతం ఈ క్రాప్ చేస్తున్నాం. ట్రాన్స్‌పోర్ట్ సమస్యను పరిష్కరించాం. నల్లి తామర వైరస్ వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం' అని తెలిపారు.

## నేను ఇక పోటీ చేయను బీజేపీ ఎమ్మెల్యే కీలక నిర్ణయం



**ఏలూరు జిల్లా:** కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తన రాజకీయ భవిష్యత్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రాజకీయాల నుంచి ఎప్పుడో విరమించుకోవాలనుకున్నానని.. అందరూ కోరుకోవడంతో 2024లో పోటీ చేశానన్నారు. ఎన్నికల్లో ఊహించని మెజారిటీ తనకు వచ్చిందని.. మంచిపనులుచేసి పేరు తెచ్చుకుంటానన్నారు. భవిష్యత్‌లో నేను, నా కుటుంబ సభ్యులు పోటీ చేయమని తెలిపారు. నియోజకవర్గంలో అన్యాయం, అక్రమాలు చేస్తే ఎవరినీ ఉపేక్షంచేది లేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ధనాన్ని వృధా చేయబోమన్నారు. అలాగే ఏపీ ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కలిదిండి మండలం సానారుద్రవరం, కైకలూరు మండలం గోనిపాడులో పర్యటించారు. ఆయన తహసీల్దార్లతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మీ భూమి – మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులందరికి రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. క్రీడలు సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్. సంక్రాంతి పండుగ సందర్భంగా.. 'జూదాలు వద్దు – సాంప్రదాయ క్రీడలే ముద్దు' అనే నినాదంతో కైకలూరు టౌన్ పోలీసులు పోలీస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ పోటీలను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ లాంఛనంగా ప్రారంభించారు. కైకలూరు మండలం శృంగవరప్పాడు గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభించారు.కామినేని శ్రీనివాస్ గతంలో టీడీపీలో పనిచేశారు.. ఆయన టీడీపీ నుంచి ఎమ్మెల్సీగా ఉన్నారు. ఆ తర్వాత ఆయన టీడీపీకి దూరమయ్యారు.. 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీలో చేరి కైకలూరు నియోకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు.మరోవైపు, రానున్న సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ ప్రజలకు ఆయన ఒక పిలుపునిచ్చారు. 'జూదాలు వద్దు ఉ సాంప్రదాయ క్రీడలే ముద్దు' అనే నినాదంతో పండుగ స్ఫూర్తిని కాపాడాలని కోరారు. కోడి పందాలు, పేకాట వంటి వ్యసనా లకు దూరంగా ఉండి, తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే క్రీడలతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఒక సీనియర్ నాయకుడు తన రాజకీయ ప్రస్థానం ముగింపుపై ఇంత స్పష్టమైన ప్రకటన చేయడం, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీస్తోంది.

పీఆర్పీ కాంగ్రెస్ పార్టీలో విలీనం అయిన తర్వాత చిరంజీవితో పాటు ఆయన కూడా కాంగ్రెస్ పార్టీలో కొనసా గారు. అయితే 2014 ఎన్నికలకు ముందు బీజేపీలో చేరి కైకలూరు నుంచి పోటీచేసి గెలిచారు. అనంతరం చంద్రబాబు కేబినెట్అబశ్రీశ్రీలో హెల్త్ మినిస్టర్‌గా పనిచేశారు. 2019 ఎన్నికల్లో కామినేని శ్రీనివాస్ పోటీచేయలేదు.. మళ్లీ 2024 ఎన్నికల్లో కైకలూరు నుంచి పోటీచేసి విజయం సాధించారు. తాజాగా ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు.

# హైకోర్టుకు రాజాసాబ్, మన శంకరవరప్రసాద్ గారు చిత్ర నిర్మాతలు



తెలుగు రాష్ట్రాల్లో టిక్కెట్ ధరల పెంపు, అదనపు షోలకు అనుమతి కోరుతూ రాజాసాబ్, మన శంకరవరప్రసాద్ గారు చిత్రాల నిర్మాతలు హైకోర్టుకు వెళ్లారు. సంక్రాంతి సందర్భంగా ఈ రెండు భారీ చిత్రాలు విడుదల కానుండగా.. నిర్మాతలు హైకోర్టుకు అప్పీలు చేశారు. భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమాల టిక్కెట్ ధరలు పెంచుకోవడానికి, ప్రత్యేక షోలకు అవకాశం ఇవ్వాలని ఇప్పటికే ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలను నిర్మాతలు కోరారు. అయితే.. టిక్కెట్ ధరలు పెంచకుండా, అదనపు షోలకు అనుమతి ఇవ్వకుండా గతంలో సింగిల్ బెంచ్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిర్మాతలు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. సింగిల్ బెంచ్ ఉత్తర్వులను తాత్కాలికంగా సస్పెండ్ చేయాలని అప్పీల్లో కోరారు. టిక్కెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి కోసం హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ విజ్ఞప్తిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకునేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని కోరారు. ఈ రెండు పిటిషన్లను అత్యవసరంగా విచారించాలని నిర్మాతల తరఫు న్యాయవాదులు అభ్యర్థించగా.. హైకోర్టు నిరాకరించింది. దీంతో.. ఇవాళ విచారణ జరిగే అవకాశం ఉంది. ఇక.. జనవరి 9న ప్రభాస్ 'రాజాసాబ్, 12న మన శంకరవరప్రసాద్ గారు.. ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ క్రమంలోనే.. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి కోసం హైకోర్టుకు వెళ్లారు. ఈ పిటిషన్లపై బుధవారం విచారణ జరగనున్నట్లు తెలుస్తోంది. ఇదెలా ఉంటే.. ది రాజాసాబ్ సినిమా యూనిట్ ఇప్పటికే టికెట్ ధరల పెంపు విషయమై హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకుంది. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ సినిమా విడుదల కానుంది. రిలీజ్‌కు ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి స్పెషల్ ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్రయూనిట్ సన్నాహాలు చేస్తుంది. తెలంగాణలో ఉదయం 4 గంటల షోకు అనుమతి ఇవ్వాలని కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్ లలో రూ.800.. మల్టీప్లెక్స్ లలో రూ.1000 పన్నులతో కలిపి పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. జనవరి 9 నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్ లో రూ.105 పనులతో కలిసి పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. ఈ విషయంపై ఈరోజు విచారణ జరగనుంది.

# బ్యూటిఫుల్ లుక్‌లో రకుల్

రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ ముద్దుగుమ్మ ఒకప్పుడు టాలీవుడ్‌లో వరస సినిమాలతో ఇండస్ట్రీనే షేక్ చేసింది. కానీ ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మకు తెలుగులో ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదు. దీంతో బాలీవుడ్ చెక్కేసి అక్కడ తన సినిమాలు చేస్తూ బిజీ అయిపోయింది. అందాల చిన్నది రకుల్ ప్రీత్ సింగ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే టాలీవుడ్ అభిమానులను ఆకట్టుకుని, ఫేవరెట్ నటిగా తన మార్క్ చూపెట్టింది. అందాల చిన్నది రకుల్ ప్రీత్ సింగ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే టాలీవుడ్ అభిమానులను ఆకట్టుకుని, ఫేవరెట్ నటిగా తన మార్క్ చూపెట్టింది. ఇక ఈ ముద్దుగుమ్మ సందీప్ కిషన్ సరసన వెంకటాద్రి సినిమాలో నటించి మెప్పించింది. కానీ ఈ మూవీ అంతగా హిట్ అవ్వలేదు, అయినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం అవకాశాలు క్యూ కట్టాయి అని చెప్పాలి. దీంతో ఈ అమ్మడు వరసగా సినిమాల్లో నటించింది. ఇక ఈ ముద్దుగుమ్మ సందీప్ కిషన్ సరసన వెంకటాద్రి సినిమాలో నటించి మెప్పించింది. కానీ ఈ మూవీ అంతగా హిట్ అవ్వలేదు, అయినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం అవకాశాలు క్యూ కట్టాయి అని చెప్పాలి. దీంతో ఈ అమ్మడు వరసగా సినిమాల్లో నటించింది. ముఖ్యంగా ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ సరైనోడు, రామ్ చరణ్ సరసన ధృవ, బ్రూస్ లీ, నాన్నకు ప్రేమతో, రారండోయ్ వేడుక చూద్దాం, కొండ పొలం ̮రటం. ఇలా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ సినిమాలన్నీ చాలా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ సరైనోడు, రామ్ చరణ్ సరసన ధృవ, బ్రూస్ లీ, నాన్నకు ప్రేమతో, రారండోయ్ వేడుక చూద్దాం, కొండ పొలం ̮రటం. ఇలా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ సినిమాలన్నీ చాలా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాయి. ఇక ఒకప్పుడు స్టార్ హీరోల సరసన వరసగా అవకాశాలు అందుకుంటూ దూసుకెళ్లింది. కానీ తర్వాత తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ చెక్కేసింది. అక్కడ కూడా వరసగా సినిమాలు చేస్తూ మంచి గుర్తింపు సంపాదించుకుంది. అంతే కాకుండా అక్కడే బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీని వివాహం చేసుకుంది. ఇక ఒకప్పుడు స్టార్ హీరోల సరసన వరసగా అవకాశాలు అందుకుంటూ దూసుకెళ్లింది. కానీ తర్వాత తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ చెక్కేసింది. అక్కడ కూడా వరసగా సినిమాలు చేస్తూ మంచి గుర్తింపు సంపాదించుకుంది. అంతే కాకుండా అక్కడే బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీని వివాహం చేసుకుంది. క ఈ అమ్మడు వివాహం తర్వాత ఓ వైపు సినిమాలు మరో వైపు బిజినెస్ వ్యవహారాలు చూసుకుంటూ బిజీగా గడిపేస్తుంది. తాజాగా ఈ చిన్నది తన ఇన్ స్టాలో పింక్ కలర్ లెహెంగాలోని బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది. ఇవి అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఇక ఈ అమ్మడు వివాహం తర్వాత ఓ వైపు సినిమాలు మరో వైపు బిజినెస్ వ్యవహారాలు చూసుకుంటూ బిజీగా గడిపేస్తుంది. తాజాగా ఈ చిన్నది తన ఇన్ స్టాలో పింక్ కలర్ లెహెంగాలోని బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది. ఇవి అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.



# ఆ డైరెక్టర్‌లా ఎవ్వరూ చేయలేరు.



సంగీత దర్శకుడు తమన్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇటీవల తమన్ మ్యూజిక్ అందించిన సినిమాలన్నీ మంచి విజయాలను అందుకున్నాయి. ఇటీవలే పవన్ కళ్యాణ్ ఓజీ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు తమన్, అలాగే బాలకృష్ణ నటించిన అఖండ 2కు అదిరిపోయే మ్యూజిక్ అందించారు తమన్. అలాగే తమన్ కొన్ని ఇంటర్వ్యూలో బిజీగా ఉన్నారు. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో తమన్ చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. ఈ ఇంటర్వ్యూలో సంగీత పరిశ్రమలోని పోటీ, తెలుగు చిత్రసీమ గొప్పదనం గురించిఆసక్తికర కామెంట్స్ చేశారు. ఓజీ సినిమా ప్రజల సినిమా అని, దానిని వారు సొంతం చేసుకున్నారని తమన్ అన్నారు. ఈ చిత్రాన్ని ఎలాగైనా గెలిపించాలని అభిమానులు నిశ్చయించుకున్నారని, టీ-షర్టులు, హెడ్‌బ్యాండ్‌లు, కటానాలు వంటి వస్తువులను తయారుచేసుకుని ప్రచారం చేశారని తమన్ అన్నారు. ఇది తమపై పెద్ద బాధ్యతను మోపిందని తమన్ చెప్పారు. 17 ఏళ్ల అమ్మాయి గర్భవతి అని చూపించా.. నాపై కేసులు వేశారు: దర్శకుడు త్రివిక్రమ్ తనకు ఓజీ లాంటి సినిమాలు కాదని, పవన్ కళ్యాణ్ అనే పెద్ద బాధ్యతను అప్పగించారని తమన్ అన్నారు. వకీల్ సాబ్, భీమ్లా నాయక్, బ్రో వంటి చిత్రాల ద్వారా ఆ బాధ్యతను స్వీకరించానని, దానిని జాగ్రత్తగా నిలబెట్టుకుంటానని త్రివిక్రమ్‌కు చెప్పినట్లు తెలిపార తమన్. తమిళ సంగీతానికి తమ సమాధానంగా జైలర్, లియో, బీస్ట్ వంటి సినిమాల పేర్లను ప్రస్తావించడంపై తమన్ వివరణ ఇచ్చారు. తాను ఎవరినీ విమర్శించడం లేదని, కొత్తతరం సంగీతాన్ని, వినూత్నమైన అంశాలను అందించాలనే తపన తనకు ఉందని చెప్పారు. తాను మొదట ప్రోగ్రామర్‌నని, సంగీత దర్శకుడిగా కాకుండా, కంప్యూటర్లతో గడిపే వ్యక్తిగా ఎప్పుడూ అప్‌గ్రేడ్ అవుతూ, నేర్చుకునే పనిలో ఉంటానని తమన్ అన్నారు. ఆ సినిమా నుంచి తప్పుకుంటా అని చెప్పా.. అది క్లాసిక్ అవుతుందని అప్పుడే చెప్పా..: కృష్ణవంశీనేర్చుకోవడం ఆపితే, ఉనికిని కోల్పోతావు అనే సిద్ధాంతాన్ని తాను నమ్ముతాను తెలిపారు. సంతోష్ నారాయణ్ కల్కిలో అద్భుతమైన సంగీతం అందించారు..ఆయన నుంచి కూడా నేను నేర్చుకుంటాను.. ఇలా తాను ఇతరుల పనిని స్ఫూర్తిగా తీసుకుంటానని తమన్ చెప్పుకొచ్చారు. అనిరుధ్ రవిచందర్‌తో తమన్‌కు పోటీ ఉందని, అందువల్లే తమన్ ఆయన్ను ఛాలెంజ్ చేశారని కొందరు భావించడంపై తమన్ స్పందించారు. సంగీతంతో పాటు వ్యక్తిత్వం కూడా చాలా ముఖ్యమని, అనిరుధ్ గొప్ప వ్యక్తిత్వం ఉన్నవాడని, చాలా కూల్ పర్సన్ అని తమన్ ప్రశంసించారు.

# హ్యాండ్ రైటింగ్‌తోనే మేగజైన్ నడిపిన స్టార్ రైటర్



ఆయనలోని సృజనాత్మకతకు బీజం ఆయన చదువుకునే రోజుల్లోనే పడింది. ఒకవైపు చదువుకుంటూనే, మరోవైపు తోటి విద్యార్థులను ఉత్సాహపరిచేలా ఆయన ఒక సాహసం చేశారు. ఎటువంటి ప్రింటింగ్ మిషన్లు, పెద్ద పెద్ద ఆఫీసులు లేకుండానే ఒక పత్రికను నడిపారు. అది కూడా కేవలం తన చేతి రాతతో! ఒక చిన్న గ్రామంలోని పాఠశాల గదుల మధ్య పుట్టిన ఆ పత్రికే ఆయనను ఇవాళ గ్లోబల్ స్టార్‌గా నిలబెట్టింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆయన తన చిన్ననాటి 'ఎడిటర్ష అవతారం గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఆ లిఖిత పత్రిక విశేషాలేంటో తెలుసుకుందాం.వార్తా వాహిని ఉ అక్షరాల వెల్లువ.స్కూల్ రోజుల్లోనే చంద్రబోస్ తన మిత్రులతో కలిసి 'వార్తా వాహిని' అనే పేరుతో ఒక లిఖిత పత్రికను ప్రారంభించారు. అప్పట్లో నేటిలా కంప్యూటర్లు, డిజిటల్ ప్రింటింగ్ అందుబాటులో లేవు. కానీ ఆయనలోని ఉత్సాహం మాత్రం ఆకాశాన్ని తాకేది. వాళ్ల ఊరిలో జరిగే విశేషాలు, ఇతర విషయాలతో కూడిన వార్తలు రాసి ఓ పత్రిక తయారుచేసి ఆ ఊరి గ్రంథలయంలో వేసేవారట. దానికి ఆయనే సంపాదకుడిగా వ్యవహరించేవారు. ప్రతి పేజీని తన చేతి రాతతో తీర్చిదిద్ది, దానికి రంగుల పెన్సిళ్లతో బొమ్మలు వేసి ఒక మేగజైన్ లా తయారు చేసేవారు. ఆయన అక్షరాలను పేర్చే తీరు, సమాచారాన్ని అందించే విధానం చూసి అప్పట్లోనే ఊర్లో అందరూ ఆశ్చర్యపోయేవారట. అయితే ఒకరోజు ఎలాంటి వార్తలు లేకపోవడంతో కొన్ని కల్పిత వార్తలు రాయడం వల్ల ఊర్లో అందరూ వచ్చి గొడవపడ్డారంట. దాంతో చంద్రబోస్? తండ్రి ఆయనను కోప్పడ్డారట. ఇక చేసేది లేక అనివార్య కారణాల వల్ల తన లిఖిత పత్రికను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారట చంద్రబోస్?. ఆయన స్వయంగా ఈ విషయాన్ని పంచుకుని ఆనాటి విషయాలను సరదాగా చెప్పుకొచ్చారు. ఇప్పటికీ ఆ జ్ఞాపకాలు తనను ఉత్సాహపరుస్తాయని అన్నారు.తన కలం నుంచి జాలువారే ప్రతి పాటలోనూ ఆనాటి స్వచ్ఛత, మట్టి వాసన ఉండటానికి కారణం ఆయన పునాది అంత బలంగా ఉండటమే. కష్టాలను చూసి వెనకడుగు వేయకుండా, అందుబాటులో ఉన్న వనరులతోనే అద్భుతాలు సృష్టించవచ్చని ఆయన నిరూపించారు.చంద్రబోస్ ప్రయాణం ప్రతి విద్యార్థికి ఒక పెద్ద పాఠం. మనిషిలో ప్రతిభ ఉంటే అది ఏ రూపంలోనైనా బయటకు వస్తుంది 'వార్తా వాహిని' ఒక నిదర్శనం. ఆస్కార్ స్థాయికి ఎదిగినా, తన మూలాలను మర్చిపోకుండా చిన్ననాటి స్మృతులను పంచుకోవడం ఆయన గొప్పతనం.


మోడ్రన్ డ్రెస్‌లో బిగ్‌బాస్ బ్యూటీ

బిగ్ బాస్ తెలుగు రియాలిటీ షో ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్నవారిలో ప్రియాంక జైన్ ఒకరు. మౌనరాగం వంటి సీరియల్స్ లో నటించి ఫేమస్ అయిన ఈ బ్యూటీ బిగ్‌బాస్ తెలుగు సీజన్- 7 లో కంటెస్టెంట్ గా ఎంట్రీ ఇచ్చింది బిగ్ బాస్ కప్పు గెలవకపోయినా తన ఆట, మాటతీరుతో బుల్లితెర ఆడియెన్స్ మనసులు గెల్చుకుంది ప్రియాంక. ఇక హౌస్ నుంచి బయటకు వచ్చాక పలు టీవీ షోస్, ప్రోగ్రామ్స్ లో సందడి చేస్తోంది అందాల తార. బిగ్ బాస్ కప్పు గెలవకపోయినా తన ఆట, మాటతీరుతో బుల్లితెర ఆడియెన్స్ మనసులు గెల్చుకుంది ప్రియాంక. ఇక హౌస్ నుంచి బయటకు వచ్చాక పలు టీవీ షోస్, ప్రోగ్రామ్స్ లో సందడి ఉంది. ఆమె షేర్ చేసే ఫొటోలు, వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తుంటుందిసోషల్ మీడియాలో ప్రియాంకకు ఫుల్ క్రేజ్ ఉంది. ఆమె షేర్ చేసే ఫొటోలు, వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తుంటుందితన్ ఇన్ స్టా గ్రామ్ లో కొన్ని బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది ప్రియాంక. అందులో ఆమె గ్రీన్ కలర్ మోడ్రన్ డ్రెస్సులో తళుక్కుమందితాజాగా తన్ ఇన్ స్టా గ్రామ్ లో కొన్ని బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది ప్రియాంక. అందులో ఆమె గ్రీన్ కలర్ మోడ్రన్ డ్రెస్సులో తళుక్కుమందర్భంగా భుజంపై తాబేలు పెట్టుకొని ఫొటోలకు పోజులిచ్చింది ప్రియాంక. దీంతో ఈ ఫొటోలు ఇప్పుడు నెట్టింట బాగా వైరల్ గా మారాయిఇదే సందర్భంగా భుజంపై ఫొటోలు ఇప్పుడు నెట్టింట బాగా వైరల్ గా మారాయి ప్రియాంక ఫొటోలను చూసిన నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. మేడమ్ రూటే సపరేటు.. తాబేలుతో పోజులివ్వడం వేరే లెవెల్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.ప్రియాంక ఫొటోలను చూసిన నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. మేడమ్ రూటే సపరేటు.. తాబేలుతో పోజులివ్వడం వేరే లెవెల్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.

# అతనికి అవకాశాలు ఇప్పించింది నేనే



చక్రవాకం సీరియల్ ద్వారా మంచి క్రేజ్ సొంతం చేసుకున్నాడు నటుడు ఇంద్రనీల్. పలు సీరియల్స్ తో పాటు సినిమాలతోనూ మెప్పించారు ఇంద్రనీల్. చాలా కాలం తర్వాత ఇంద్రనీల్ తాజాగా శంబాల సినిమాతో మెప్పించారు. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించి మెప్పించాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇంద్రనీల్ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన వ్యక్తిగత,సినీ ̮రీర్ గురించి ఆసక్తికర విషయాలతో పాటు.. తన భార్య మేఘన అందించిన అసాధారణ మద్దతు, నటుడు సాగర్‌తో గతంలో ఉన్న విభేదాలు, సహనటులతో తన అనుబంధాలు ఇలా అన్ని వివరించాడు ఇంద్రనీల్. 17 ఏళ్ల అమ్మాయి గర్భవతి అని చూపించా.. నాపై కేసులు వేశారు: దర్శకుడు తేజఇంద్రనీల్ తన భార్య మేఘన వల్లనే తన తల్లిదండ్రులతో తన బంధం మరింత బలపడిందని, ఆమె తన జీవితంలో లేకపోతే తాను అనేక సమస్యలను అధిగమించేవాడిని కాదని ఇంద్రనీల్ తెలిపారు. మేఘన తనను ప్రేమించడానికి కారణం, చక్రవాకంలోని ప్రీతి అమీన్‌తో తాను నటించిన ఒక రొమాంటిక్ పాట సీన్ అని వెల్లడించారు. సాగర్‌తో తన బంధం గురించి మాట్లాడుతూ, ఇంద్రనీల్ గతంలో వారి మధ్య కోల్డ్ వార్ ఉందని తెలిపారు. సాగర్‌ను మంజుల నాయుడు గారికి పరిచయం చేసి, చక్రవాకంలో అవకాశం ఇప్పించింది తానేనని ఇంద్రనీల్ అన్నారు. సాగర్‌కు డ్రైవింగ్ నేర్పించిన దగ్గర నుండి వారిద్దరి మధ్య బలమైన స్నేహం ఉండేదని, అయితే మొగలిరేకులు సీరియల్ చిత్రీకరణ సమయంలో కొన్ని ప్రొడక్షన్ వాల్యూస్ కారణంగా చిన్నపాటి విభేదాలు వచ్చి, కొంత కాలం దూరంగా ఉన్నామని తెలిపాడు ఇంద్రనీల్.జువీ× కట్టలేదని దాన్ని తీస్తుళ్లారు.. ఎన్నో కష్టాలు చూశా.. ఎమోష్నలైన జబర్దస్త్ నరేష్మొగలిరేకులులోనిదయా పాత్ర చనిపోయినప్పుడు సాగర్ తనను కలిసి కౌగిలించుకుని మాట్లాడారని, అప్పటి నుంచి వారి బంధం మళ్లీ బలపడిందని ఇంద్రనీల్ తెలిపారు. వారిద్దరూ కలిసి హైదరాబాద్‌లోని తెలుగుతల్లి విగ్రహం వద్ద ఒక పెద్ద బస్సు ప్రమాదం నుండి త్రుటిలో తప్పించుకున్న సంఘటనను కూడా గుర్తు చేసుకున్నారు. చక్రవాకంలో ప్రీతి అమీన్, మొగలిరేకులులో మేధా గురించి అడిగినప్పుడు, ఇంద్రనీల్ ఇద్దరూ తనతో టచ్‌లో ఉన్నారని చెప్పారు. ఇటీవల ప్రీతి అమీన్‌తో ఒక షో చేశామని, 20 ఏళ్ల తర్వాత కలిసినా వారి స్నేహం చెక్కుచెదరలేదని అన్నారు. ప్రీతి అమీన్‌తో ఎక్కువ రొమాంటిక్ సన్నివేశాలు చేశానని ఇంద్రనీల్ చెప్పుకొచ్చారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794